జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 116 | హైదరాబాద్, ఫిబ్రవరి 16 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# కేసీఆర్‌కు సర్వత్రా మద్దతు..!

## మతతత్వ శక్తులపై పోరాటం కొనసాగించాల్సిందే..

## సీఎం కేసీఆర్‌ను అభినందించిన మాజీ ప్రధాని దేవెగౌడ..



హైదరాబాద్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు సర్వత్రా మద్ధతు లభిస్తున్నది. ఈ మేరకు.. మాజీ ప్రధాని, జనతాదళ్ సెక్యులర్ జాతీయ అధ్యక్షుడు హెచ్.డి. దేవెగౌడ.. సీఎం కేసీఆర్ పోరాటానికి తన సంపూర్ణ మద్ధతు ప్రకటించారు. దేశంలో మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నందుకు దేవగౌడ.. సీఎం కేసీఆర్‌ను అభినందించారు. ఈ మేరకు మంగళవారం సీఎం కేసీఆర్‌కు దేవగౌడ ఫోన్ చేసి ప్రత్యేకంగా సంభాషించారు. ఈ సందర్భంగా దేవగౌడ మాట్లాడుతూ.. " రావు సాబ్.. మీరు అద్భుతంగా పోరాడుతున్నారు. పెద్ద యుద్దమే చేస్తున్నారు.. మతతత్వ శక్తుల మీద ఎవరైనా పోరాటాన్ని కొనసాగించాల్సిందే. దేశ లౌకికవాద సంస్కృతిని, దేశాన్ని కాపాడుకునేందుకు మేమందరం మీకు అండగా వుంటాం.. మీ యుద్దాన్ని కొనసాగించండి.. మా సంపూర్ణ మద్దతు మీకు ఉంటుంది." అంటూ దేవగౌడ తన మద్దతును ప్రకటించారు. కాగా.. తాను త్వరలోనే బెంగళూరుకు వచ్చి సమావేశమవుతానని ఈ సందర్భం గా సీఎం కేసీఆర్.. దేవగౌడకు తెలిపారు.కాగా.. కేంద్ర బడ్జెట్ నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ బీజేపీ ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారు.

(మిగతా 2లో..)

# మీటర్లపై కేసీఆర్ కామెంట్స్ పచ్చి అబద్దాలు

### కేంద్రం విద్యుత్ శాఖ మంత్రి రాజ్ కుమార్ సింగ్



ఢిల్లీ: వ్యవసాయ మోటార్ల మీటర్లపై కేసీఆర్ చెప్పేవన్ని అబద్ధాలేనని అన్నారు కేంద్రం విద్యుత్ శాఖ మంత్రి రాజ్ కుమార్ సింగ్ అన్నారు. కేసీఆర్ మాటలను ఖండిస్తూ మంత్రి ఓ స్టేట్మెంట్ రిలీజ్ చేశారు. కేసీఆర్ కేంద్రంపై బురద జల్లేందకే ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. సోలార్ పవర్ కొనుగోళ్లలోనూ రాష్ట్రాలపై ఒత్తిడి లేదన్నారు. రాష్ట్రంలో హైడ్రో పవర్ కెపాసిటీ కూడా పెంచామన్నారు. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు రూ. 55 వేల కోట్ల రుణాలు ఇచ్చాయన్నారు.

# అమరవీరుల గురించి మాట్లాడే అర్హత కిషన్ రెడ్డికి లేదు



హైదరాబాద్: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. అమరవీరుల స్థూపం తాకే, వారి గురించి మాట్లాడే అర్హత కిషన్ రెడ్డికి లేదని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి తామంతా తెలంగాణ కోసం రాజీనామా చేస్తే.. పదవి కోసం పాకులాడిన వ్యక్తి కిషన్ రెడ్డి అని విమర్శించారు. కేసీఆర్?తో చర్చ జరిపే స్థాయి కిషన్ రెడ్డికి లేదన్న హరీశ్.. కేంద్రం ఏ విషయంలోనూ రాష్ట్రానికి మద్దతు ఇవ్వలేదని అన్నారు. కేసీఆర్?ను విమర్శించడం పక్కనబెట్టి దమ్ముంటే తెలంగాణలోని ఏ ప్రాజెక్టుకైనా జాతీయ హోదా తీసుకురావాలని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. సీఎం కేసీఆర్ భాష గురించి మాట్లాడే హక్కు కేంద్రమంత్రికి లేదని హరీశ్ అన్నారు. తెలంగాణ ప్రజల భాషను కేసీఆర్ మాట్లాడుతారన్న ఆయన.. బీజేపీది మతాల పట్ల ద్వేషాన్ని రెచ్చగొట్టే భాష అని ఆరోపించారు. కేసీఆర్ భాష గురించి మాట్లాడే కిషన్ రెడ్డి.. రాజాసింగ్ భాష గురించి ఏం చెబుతారని అన్నారు. అసోం సీఎం మాట్లాడిన మాటలను మహిళగా డీకే అరుణ ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చినందునే కిషన్ రెడ్డి కేంద్రమంత్రి అయ్యారని హరీశ్ రావు చురకలంటించారు. 2019 ఆగస్టు 6న ఆర్టికల్ 370పై చర్చ సందర్భంగా అమిత్ షా తెలంగాణ ఏర్పాటును బ్లాక్ డేగా అభివర్ణిస్తే కిషన్ రెడ్డి బల్లలు చరిచిన విషయాన్ని గుర్తు చేశారు.

# కోమటిరెడ్డిని కొనియాడిన రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: అందరు పదవుల కోసం పాకులాడుతే.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ ఉద్యమం కోసం మంత్రి పదవి త్యాగం చేశారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కొనియాడారు. భవిష్యత్ కార్యచరణ పై ఇద్దరం చర్చించామన్నారు. తాము చర్చించిన అంశాలను పార్టీలో చర్చకు పెట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ దేశ సమైక్యత కోసం కృషి చేసిన గాంధీ కుటుంబం గురించి అస్సాం బీజేపీ ముఖ్యమంత్రి అవమానకరంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలిస్‌స్టేషన్‌లలో అస్సాం ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేశామన్నామని తెలిపారు. ఒక్క పోలీస్ స్టేషన్‌లలో కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదన్నారు. కేసీఆర్ మోడీ కోవర్ట్ అని, కాంగ్రెస్ భాగస్వామ్య పక్షాలను చీల్చేందుకు కేసీఆర్ పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాంగ్రెస్ భాగస్వామ్య పక్షాలతోనే కేసీఆర్ ఎందుకు చర్చిస్తున్నారని ప్రశ్నించారు. ఫ్రంట్ పేరుతో టెంట్ వేసి.. కాంగ్రెస్‌ను బలహీనపరిచే కుట్ర కేసీఆర్ చేస్తున్నారని చెప్పారు.

# విద్యార్థులతో పాటు తల్లిదండ్రులపై కూడా కేసులు..

## ఫేక్ సర్టిఫికేట్లపై సీపీ ఆనంద్ వార్నింగ్..




హైదరాబాద్ : నకిలీ సర్టిఫికేట్ల దందాతో ఉన్నత విద్యా మండలి భ్రష్టు పట్టిపోయిందని హైదరాబాద్ సీపీ, సీవీ ఆనందర్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజురోజుకీ పెరిగిపోతున్న నకిలీ ఎడ్యుకేషన్ సర్టిఫికేషన్ల విషయమై మంగళవారం మీడియాతో మాట్లాడిన సీపీ పలు ఆసక్తికర విషయాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మలక్‌పేటలోని శ్రీసాయి ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ పేరుతో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నారు. విద్యార్థులు నకిలీ సర్టిఫికేట్ల కొనుగోలు వ్యవహారం తమ తల్లిదండ్రులకు తెలిసే జరుగుతోంది. ఒక్కో డిగ్రీకి ఒక్కో రేటు చొప్పున అక్రమ దందా నడుస్తోంది' అని ఆనంద్ తెలిపారు.దొంగ సర్టిఫికేట్ల దందా భరతం పట్టేందుకు పోలీసు శాఖ చేస్తున్న కృషి విషయమై ఆనంద్ మాట్లాడుతూ.. 'భోపాల్‌లోని ఎస్ఆర్కే యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కేతన్ సింగ్‌ని అరెస్ట్ చేశాం. నకిలీ సర్టిఫికెట్‌ల తయారీలో దేశవ్యాప్తంగా పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోంది. దీనిని చేధించడానికి ప్రత్యేక దర్యాప్తు బందం (సిట్)ను ఏర్పాటు చేస్తున్నాం. దొంగ సర్టిఫికేట్ల దందా చేస్తున్న ముఠాకు యూనివర్సిటీలో ఉండే కొందరు ఉన్నతాధికారులు సహకరిస్తున్నారు. నకిలీ సర్టిఫికెట్ కొనుగోలు చేసిన ఏడుగురు విద్యార్థులను అరెస్ట్ చేశా'మని చెప్పుకొచ్చారు. ఇక విద్యార్థులు నకిలీ సర్టిఫికేట్ల కొనుగోలు తమ తల్లిదండ్రులకు తెలిసే జరుగుతుందని ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు నకిలీ సర్టిఫికేట్‌లు తీసుకుంటే తల్లిదండ్రులను కూడా వదిలి పెట్టమని వార్నింగ్ ఇచ్చారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. కొందరు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అలుసుగా తీసుకుంటున్నారని, డ్రగ్స్, ఆర్గనైజ్డ్ క్రైమ్ విషయంలో కఠినంగా ఉంటామని తేల్చిచెప్పారు.

# భారత్‌పై అమెరికా ప్రశంసల వర్షం



వాషింగ్టన్ : క్వాడ్రిలేటరల్ సెక్యూరిటీ డయలాగ్ (క్వాడ్) చోదక శక్తి, ప్రాంతీయాభివృద్ధికి ఇంజిన్ భారత దేశమని అమెరికా పేర్కొంది. భారత దేశం తమకు భావసారూప్యతగల భాగస్వామి అని, హిందూ మహాసముద్రం, దక్షిణాసియాలో నాయకత్వ పాత్రలో ఉందని, ఆగ్నేయాసియాలో చురుగ్గా ఉంటూ, ఆ దేశాలతో అనుబంధాన్ని కలిగియుందని పేర్కొంది. వైట్ హౌస్ ప్రిన్సిపల్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ కరినే జీన్-పియర్రే విలేకర్ల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా కలిసి క్వాడ్‌గా ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ నాలుగు దేశాల విదేశాంగ మంత్రులు ఇటీవల ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సమావేశమయ్యారు. ఇండో-పసిఫిక్‌లో చైనా ప్రాబల్యం పెరుగుతుండటంతోపాటు అనేక అంశాలపై చర్చలు జరిపారు. ఉక్రెయిన్‌పై రష్యా, పాశ్చాత్య దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు కూడా చర్చకు వచ్చాయి. నిర్బంధాల నుంచి ఇండో-పసిఫిక్‌కు విముక్తి కల్పించడం కోసం సహకారాన్ని విస్తరించుకోవాలని విదేశాంగ మంత్రులు నిర్ణయించారు. ఇతర దేశాలను బెదిరించడానికి లేదా దాడి చేయడానికి ఆఫ్ఘనిస్థాన్ గడ్డను ఉపయోగించుకోరాదని గట్టిగా చెప్పారు.

# తలపాగా ధరించినంత మాత్రానికి సర్దార్ అయిపోరు : ప్రియాంక గాంధీ



చండీగఢ్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌లపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా విరుచుకుపడ్డారు. వీరిద్దరూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) నుంచి వచ్చినవారేనన్నారు. పంజాబ్ శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మంగళవారం రూప్‌నగర్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. బీజేపీ, ఆప్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారని, వారిద్దరూ ఒకే విధమైన ఆట ఆడుతున్నారని చెప్పారు. వాళ్ళిద్దరూ ఒకేలా ఉంటారన్నారు. నరేంద్ర మోదీని, అరవింద్ కేజ్రీవాల్‌ని చూడండన్నారు. వాళ్ళిద్దరూ ఎక్కడి నుంచి తమ జీవితాలను ప్రారంభించారని ప్రశ్నించారు. వాళ్ళిద్దరూ ఆరెస్సెస్ నుంచి వచ్చినవారేనని చెప్పారు. పంజాబ్ పంజాబీలదేనని ఈ రెండు పార్టీలకు చెప్పాలన్నారు. తలపాగా ధరించినంత మాత్రానికి సర్దార్ అయిపోరన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం జలంధర్‌లో జరిగిన బీజేపీ ప్రచార సభలో తలపాగా (మిగతా 2లో..)

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
INVESTORS AMONGST MEMBERS
SNEHA MACS

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# రైతులకు బీజేపీ భారీ వరాలు..

### ఐదేళ్ల పాటు కరెంట్ ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ..



ఉత్తరప్రదేశ్ : ఉత్తరప్రదేశ్ ఎన్నికల వేళ బీజేపీ ఆ రాష్ట్ర రైతన్నలకు భారీ తాయిలాన్ని ప్రకటించింది. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రైతులు ఐదేళ్ల పాటు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. తాజాగా దిబియాపూర్‌లోని ఓ పబ్లిక్ ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా.. యూపీ ప్రజలు, రైతులపై వరాల జల్లు కురిపించారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ మరోసారి విజయం సాధిస్తే.. రైతులకు వచ్చే ఐదేళ్లు కరెంట్ ఫ్రీ.. ఫ్రీ.. ఫ్రీ అని చెప్పిన ఆయన.. నెక్స్ట్ ఐదేళ్లలలో రైతన్నలు ఎలాంటి విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అలాగే మార్చి 10వ తేదీన యూపీ ఎన్నికల కౌంటింగ్ జరుగుతుందని.. ఆ రోజున బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే.. మార్చి 18న హోలీ పండుగ కానుక ఫ్రీ గ్యాస్ సిలిండర్లు ఇళ్లకు చేరుతాయన్నారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ కచ్చితంగా విజయం సాధిస్తుందని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. మొదటి, రెండో దశ పోలింగ్ తర్వాత రాష్ట్రం నుంచి సమజ్‌వాదీ పార్టీ తుడిచిపెట్టుకుపోయిందని సంచలన కామెంట్స్ చేశారు. "పోలింగ్ రెండు దశలు పూర్తయిన తర్వాత రాష్ట్రంలో సమాజ్‌వాదీ పార్టీ తుడిచిపెట్టుకుపోయింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్ 300 కంటే ఎక్కువ సీట్లతో బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చేందుకు పునాది వేసింది" అని ఆయన అన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్ రెండోదశ ఎన్నికల పోలింగ్ సోమవారం ముగియగా.. మార్చి 10న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# డాక్టర్ జి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ గడల శ్రీనివాస్‌ని అభినందించిన జిల్లా భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం!




భద్రాద్రి, కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ గా కరోనా విపత్తు లో అహర్నిశలు శ్రమించి రేయనక పగలనక అంకితభావంతో కృషి చేసి కరోనా మహమ్మారి ని అరికట్టడం లోనూ ప్రజలను చైతన్యవంతం చేయడంలోనూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండటం లోనూ భయభ్రాంతులకు గురి కాకుండా ఆత్మ విశ్వాసం కల్పించడంలోనూ వ్యాక్సిన్ ను మరియు అవసరమైన మందులను సకాలంలో ప్రజలకు అందించడంలోనూ డాక్టర్ గడల శ్రీనివాసరావు గారు చేసిన అవిశ్రాంత కృషి చారిత్రాత్మకమైన దని అంతే గాక వారి తండ్రిగారైన స్వర్గీయ సూర్యనారాయణ గారి స్మారకార్థం డాక్టర్ జి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి సామాజిక సేవలను కూడా అందించడం ఎంతో అభినందనీయమని వారి సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మరియు కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. ఇటీవల స్థానిక కొత్తగూడెంలోని రైటర్ బస్తీలో డాక్టర్ జి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మద్దెల పాల్గొని ప్రసంగించారు డాక్టర్ శ్రీనివాసరావు అందిస్తున్న టువంటి విశిష్ట సేవలకు స్పందించి వారిపై మద్దెల స్వయంగా ఒక అద్భుతమైన గీతాన్ని రాసి అద్భుతంగా ఆలపించి అందరి అభినందనలు అందుకున్నారు. అనంతరం డాక్టర్ శ్రీనివాసరావు గారిని గజమాలతో నూ శాలువాల తోను ఘనంగా సత్కరించి అభినందించారు. అంతేగాక మద్దెల మాట్లాడుతూ డాక్టర్ శ్రీనివాసరావు గారు మన ప్రాంతం వారు కావడం మన జిల్లాకే కాక తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని ప్రశంసించారుఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో కొత్తగూడెం శాసన సభ్యులు గౌరవనీయులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు ట్రస్ట్ చైర్మన్ మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ శ్రీ గడల శ్రీనివాసరావు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కోరం కనకయ్య వైస్ చైర్మన్ శ్రీ కంచర్ల చంద్రశేఖర రావు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతాలక్ష్మి వైస్ చైర్మన్ శ్రీ దామోదర్ భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివకుమార్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నెకంటి సంజీవ రాజు జిల్లా జనరల్ సెక్రెటరీ మందా హనుమంతు గౌరవ సలహాదారులు సబ్బవరపు మధుసూదన్ చిన్ని చంద్రగిరి గోపీచంద్ అర్ జిల్లా ఉపాధ్యక్షులు అపర బాలు అల్లి శంకర్ ఉప సర్పంచ్ దుర్గేష్‌జిల్లా సెక్రెటరీ నాగేందర్ బుస్సీ మందా వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## కన్న కూతుర్ని కడతేర్చిన కసాయి తల్లి, తాత

### బాలిక తల్లి మామ తో పెట్టుకున్న అక్రమ సంబంధమే బాలిక మృతికి కారణం




బోనకల్, ఫిబ్రవరి 15 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బోనకల్ గ్రామానికి చెందిన పాలేపు మహాదేవి (11) ఆరో తరగతి చదివే విద్యార్థినిఈ నెల 9వ తేదీన స్కూలుకు వెళ్లి వచ్చిన సమయంలో తన తల్లి తాతతో అక్రమ సంబంధంతో గదిలో కలిసి ఉండటం చూసిన మహాదేవి తండ్రికి చెబుతుంది అనుకోని మహాదేవిని తల్లి తాత ఇద్దరు కలిసి గొంతు నులిమి హత్య చేశారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన బాలిక హత్యకేసును బోనకల్ పోలీసులు ఛేదించారు. మహాదేవి తండ్రి హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో తల్లి సునీత పొంతన లేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి బోనకల్ పోలీసులు విచారణ చేపట్టారు.విచారణ లో భయంకర నిజాలు వెల్లడించారు. కన్న తల్లి పాలేపు సునీత, తాత పాలేపు నరసింహారావుకు అక్రమ సంబందం గత కొంతకాలంగా కొనసాగుతుంది.ఈ క్రమంలో వీరిద్దరిని ఒకే గదిలో ఉండటాన్ని కూతురు మహాదేవి చూసింది. వీరి అక్రమ సంబంధం ఇతరులకు చెప్పేదేమో అని భయపడి బాలికను చున్నీతో కాళ్ళు, చేతులు కట్టేసి వైర్ తో ఉరివేశారు.ఏమి తెల్వనట్లు బయటకు వచ్చి అపస్మారక స్థితిలో ఉన్న మహాదేవిని ఖమ్మం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కు పంపించగా బాలిక మెడ చుట్టూ కమిలిన గాయాలు ఉన్నట్లు తెలిపారు, పోలీసులు తాత నరసింహారావు ను విచారించగా జరిగిందంతా చెప్పి హత్యను తామే చేసినట్లు ఒప్పుకున్నారని వైరా ఏసీపీ స్నేహ మెహ్రా, మధిర సి ఐ మురళి, బోనకల్ ఎస్సై కవిత విలేకరుల సమావేశంలో తెలిపారు .కేసును చేదించిన బోనకల్ పోలీస్ సిబ్బందికి ఏసీపీ స్నేహ మోహ్రా అభినందనలు తెలుపుతూ, పోలీసువారికి రివార్డ్స్ అందజేశారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో భాగంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మహిళలకు అవగాహన సదస్సు

మేడిపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో భాగంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తడి,పొడి, హానికారక చెత్త వేరుచేయుట, హెూం కంపోస్ట్ తయారీ చేయుట, మిద్దేతోటల ఏర్పాటు, మాదకద్రవ్యాల వినియోగం మొదలైన అంశాలపై ఒకటవ డివిజన్ వార్డు కమిటీ సభ్యులు, మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛ పీర్జాదిగూడ సాధనలో భాగంగా గృహిణులు ఒక్కరూ తడి, పొడి, హానికారక చెత్తను విడిగా వేరు చేయడంతో పాటు తమ ఇళ్ళల్లో వచ్చే తడి వ్యర్థాలతో ఇంటి దగ్గరే కంపోస్టు తయారు చేయడం ద్వారా ఒకవైపు పర్యావరణ పరిరక్షణతో పాటు ఆదాయ వనరుగా కూడా ఉపయోగపడుతుందని వివరించారు. పట్టణంలో ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన జీవనం గడిపేందుకు మిద్దేతోటలు ఎంతగానో ఉపయోగపడుతాయని అందుకు ప్రతి ఒక్కరూ సాధ్యమైనంతలో మిద్దె తోటలు ఏర్పాటు చేయాలని అందులో పూలు,పండ్లు,ఆకుకూరలతో పాటు మనకు రోజువారి వంటలకు అవసరమైన కూరగాయలు కూడా ఎలాంటి రసాయనాలు లేకుండ పండించ వచ్చున తెలిపారు. నేటి యువత మాదక ద్రవ్యాలకు,మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తు అందకారంగా మారకుండా వారి జీవితాలను తల్లితండ్రులు బాధ్యతతీసుకొని ఎప్పటికప్పుడు వారికి ప్రవర్తన పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు .మత్తు పదార్థాలకు అలవాటు పడితే వారిని బాధితులుగానే తప్ప నేరస్తులుగా పరిగణించరాదని పేర్కొన్నారు. వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందించి సాధారణ స్థితికి తీసుకురావడానికి వారికి అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు అందించడం మనందరి బాధ్యత అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా నిరుద్యోగ యువతీ, యువకులు వృత్తి విద్యా కోర్సులు సెట్విన్ ద్వారా అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని అదేవిధంగా ఇప్పటికే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పాఠశాలలు, కళాశాలల నిర్వాహకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశామని మత్తుకు బానిస అయిన విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో అవగాహన సదస్సు నిర్వహించాలని తెలియజేసామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డా.పి రామకృష్ణ రావు గారు, సెట్విన్ కో ఆర్డినేటర్ వనజ, మొదటి డివిజన్ వార్డు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ గా మట్టా వీరబాబు గౌడ్



కొత్తపేట, ప్రజాపాలన ప్రతినిధి :పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా మట్టా వీరబాబు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ శివభాగ్యరావు బహుజన మట్టా వీరబాబు గౌడ్‌ను స్టేట్ కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరబాబు నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజా సౌకర్యాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి



మంచిర్యాల బ్యూరో, ( క్యాతన్ పెల్లి) ఫిబ్రవరి 15, ప్రజాపాలన :పురపాలక పరిధిలో ప్రజా సౌకర్యాల కల్పన, వార్డుల వారిగా అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. మంగళవారం జిల్లాలోని క్యాతన్పల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్నాయక్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక పరిధిలో ఆస్తి పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ ఇతరత్రా అన్ని రకాల పన్నులను సకాలంలో వసూలు చేయాలని, పురపాలక సంఘం అభివృద్ధి పనులకు సంబంధించిన బడ్జెట్ను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మున్సిపల్ సొంత నిధులు 7.66 కోట్ల రూపాయలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు 30.15 కోట్ల రూపాయలు, డిపాజిట్లు 55.50 లక్షల రూపాయలు కలిపి మొత్తముగా 38.37 కోట్ల రూపాయల అంచనా ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ సాధారణ నిధులు 7.66 కోట్ల రూపాయల ఆదాయం నుండి మున్సిపల్ చట్టం - 2019 ప్రకారం. వేతనాలకు 2,32 కోట్ల రూపాయలు, గ్రీన్ బడ్జెట్ కొరకు 1.12 కోట్ల రూపాయలు, ఇతర చార్జీల వ్యయాలు 2,26 కోట్లు కేటాయించగా మిగులు బడ్జెట్ నుండి 1/3 మిగులు బడ్జెట్ 65.26 లక్షల రూపాయలుగా ఆమోదించడం జరిగిందని తెలిపారు. సొంత నిధులు క్రింద పన్నులు, కేటాయించిన ఆదాయములు, అద్దె, ప్రజా ఆరోగ్యం / పారిశుద్ధ్య విభాగం, పట్టణ ప్రణాళిక విభాగము, ఇంజనీరింగ్ విభాగము, జమలు, రుణముల ద్వారా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల క్రింద ప్లాన్, నాన్ ప్లాన్, ఇతర గ్రాంటుల క్రింద ఆదాయం వస్తుందని, వేతనాలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ చార్జీలు, రుణాలు చెల్లింపులు, గ్రీన్ బడ్జెట్, ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ, సాధారణ పరిపాలన, పట్టణ ప్రణాళిక విభాగం, ప్రజా సౌకర్యాలు, వార్డుల వారిగా పనులు, జమలు, రుణములు, ప్లాన్, నాన్ప్లన్, ఇతర పనుల కొరకు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి. వెంకటనారాయణ, మున్సిపల్ చైర్పర్సన్ జంగం కళ, వైస్చర్మన్ అం విద్యాసాగర్రెడ్డి, వార్డుల కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 21 కోట్ల 21 లక్షలతో 2022-23 బడ్జెట్

### జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి




బెల్లంపల్లి, ఫిబ్రవరి 15, ప్రజాపాలన :బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధి కొరకు 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూపకల్పన చేసిన బడ్జెట్ ప్రతిపాదనలు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బడ్జెట్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్నాయక్, బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక పరిధిలో ప్రజా సౌకర్యాల కల్పన, వార్డుల వారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పురపాలక పరిధిలో అన్ని రకాల పన్నులను సకాలంలో వసూలు చేయాలని తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను నూతన మున్సిపల్ చట్టం - 2019 ప్రకారం మున్సిపల్ సాధారణ ఆదాయాలు 5 కోట్ల 7 లక్షల రూపాయలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు (క్యాపిటల్ ఆదాయాలు) 15 కోట్ల 44 లక్షల రూపాయల ఆదాయం అంచనా వేయడం జరిగిందని తెలిపారు. వేతనాలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ చార్జీలు, రుణాల చెల్లింపులు, గ్రీన్ బడ్జెట్, ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ, సాధారణ పరిపాలన, పట్టణ ప్రణాళిక విభాగం, ప్రజా సౌకర్యాలు, వార్డుల వారిగా పనులు, జమలు, రుణములు, ప్లాన్, నాన్ప్లన్, ఇతర పనుల కొరకు కేటాయింపులు జరిగాయని, ఖర్చుల మొత్తము 21 కోట్ల 21 లక్షల రూపాయలుగా ఆమోదించడం జరిగిందని మిగులు బడ్జెట్ 1 కోటి 93 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జంపాల రజిత, మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత, వైస్చైర్మన్ సుదర్శన్, వార్డుల కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లక్షల 50 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బెల్లంపల్లి ఫిబ్రవరి 15 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మున్సిపాలిటీలోని బాబుక్యాంప్ బస్తికి చెందిన వేణుకుమార్ కు 2,50,000 రూపాయలు కన్నెపల్లి మండలానికి చెందిన తాజ్ బాబు కు 2,00,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం నాడు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్ , కౌన్సిలర్ కృష్ణ , కన్నెపల్లి జడ్పీటీసీ సత్యనారాయణ , టేకులపల్లి సర్పంచ్ లింగయ్య , కన్నెపల్లి మాజీ సర్పంచ్ రాజయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారాలమ్మ జాతర కు సెలవు రోజు ప్రకటించాలి



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి : మేడారం లో జరుగు శ్రీ సమ్మక్క-సారాలమ్మ జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర గా ప్రసిద్ధి చెందింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక నిధులు కేటాయించింది. ప్రస్తుతం జాతర సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా మాత్రమే ప్రభుత్వ సెలవు దినం గా వుంది. రాష్ట్ర వ్యాప్తంగా జాతర ను ప్రజలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం సెలవు లేక పోవడం వల్ల ఉద్యోగులు , విద్యార్థులు ప్రవైట్ ఉద్యోగులు నిత్య కూలీలు ఇలా ప్రతి ఒకరు ఇబ్బంది కి గురి అవుతున్నారు. ప్రభుత్వం జాతర లో ని 2 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా సెలవు ప్రకటించడం వల్ల ప్రభుత్వ ఉద్యగులకు , మరియు విద్యార్థుల కు సౌకర్యావంతగా ఉ ంటుంది. హైదరాబాద్ మరియు రాష్ట్ర సరిహద్దుల నుంచి ప్రజలు ప్రయాణ దూరం ఎక్కువగా ఉండటం వల్ల కూడా సెలవు రోజు లేక పోవడం వల్ల ప్రజలు తీవ్రఇబ్బంది లకు గురి అవుతున్నారు.ముఖ్యమంత్రి గారు చొరవ చూపి జాతర లో ని రెండు ప్రభుత్వ సెలవు ప్రకటించాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తరుపున విజ్ఞప్తి మరియు డిమాండ్ చేస్తున్నాము.

## తలపాగా ధరించినంత మాత్రానికి సర్దార్ అయిపోరు : ప్రియాంక గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ధరించి పాల్గొన్న సంగతి తెలిసిందే. వేదికపై తలపాగా ధరించినంత మాత్రానికి సర్దార్ అయిపోరని వాళ్ళిద్దరికీ చెప్పండని ప్రియాంక అన్నారు. నిజమైన సర్దార్ ఎవరో వారికి చెప్పాలన్నారు. ఈ తలపాగాలో శ్రమించే తత్వం, ధైర్యసాహసాలు ఉన్నాయని చెప్పమని పిలుపునిచ్చారు. పంజాబ్ పంజాబీలదేనని, వారే దానిని నడుపుకుంటారని చెప్పాలన్నారు.

## కేసీఆర్‌కు సర్వత్రా మద్దతు..!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తుందంటూ పేర్కొంటున్నారు. అంతేకాకుండా.. అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ.. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలను సైతం ఖండించారు. దీంతోపాటు కేంద్రం అనుసరిస్తున్న తీరుపై సీఎంలు మమతా బెనర్జీ, ఉద్ధవ్ ఠాక్రే, ఎంకే స్టాలిన్ తో కూడా మాట్లాడారు.

## జాతరలో ప్లాస్టిక్ ని నియంత్రించాలని ఎస్సై కి వినతిపత్రం అందజేత




మంచిర్యాల బ్యూరో, ( క్యాతన్ పెల్లి ) పిబ్రవరి15, ప్రజాపాలన: ఆర్ కె 1ఏ గనివద్ద జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరలో ఆరోగ్యానికి హాని చేసే ప్లాస్టిక్ను నియంత్రించాలని రైట్ టు హెల్త్ ఫోరమ్ అధ్యక్షుడు, న్యాయవాది రాజలింగు మోతె అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి, మానవఆరోగ్యానికి ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమన్నారు. ఈ ప్లాస్టిక్ భూమిలో గాలిలో నీటిలో దేనిలోనూ కరగదు అన్నారు. 16 వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆర్ కే 1ఏ గని వద్ద జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరలో దుకాణదారులు ప్లాస్టిక్ ను విచ్చలవిడిగా వాడే అవకాశం ఉందన్నారు. కావున పర్యావరణాన్ని ప్రజారోగ్యాన్ని జీవరాశులను నాశనం చేసే అత్యంత ప్రమాదకరి అయిన ప్లాస్టిక్ ( కవర్స్, బాటిల్స్ మొ:)ను నియంత్రించాలని, స్టాల్స్ నిర్వాహకులు స్వచ్ఛత, శుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటించేలా తగిన చర్యలు తీసుకొని ప్రజారోగ్యాన్ని కాపాడాలని అన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ ఫార్మసీ ప్రారంభం



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 15 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటిసారిగా ఈ ఫార్మసీ ని తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జడ్పిటిసి, అరిగెల నాగేశ్వర్ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ ద్వారా మందులలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పేరు నమోదు, ఆన్లైన్ ద్వారా మందులు, అందించే విధంగా ఉంటుందని, ఈ నెల 17న సీఎం కేసీఆర్ పుట్టిన రోజు ఉన్న సందర్భంగా ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం హాస్పిటల్ లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ స్వామి, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, వైస్ చైర్మన్ ప్రహ్లద్, ఎంపీటీసీ మల్లేష్, గంధం శ్రీనివాస్, రాము గౌడ్, సాజిద్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ జన్మదిన సంబరాల్లో భాగంగా వృద్ధులకు పండ్ల పంపిణీ



మేడిపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సంబరాల్లో భాగంగా రామంతాపూర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ ముస్తాక్ ఆధ్వర్యంలో రామంతాపూర్ రామ్ శంకర్ నగర్ కాలనీలో మమత ఓల్డ్ ఏజ్ హెూమ్ లో వృద్ధులకు పండ్ల పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీఆర్ఎస్ నాయకులు కుమార స్వామి, తిప్పని సంపత్, గుండ్లపల్లి మధు గౌడ్, ఉపాధ్యక్షులు బాల కుమార్, సాజన్, సెక్రటరీ జెసిబి రాజు, మహిళా అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి సబిత, ఎస్ కె ఖలీం, సూరం శంకర్, అశోక్, కేటీఆర్ సేవా సమితి యువజన అధ్యక్షుడు నజీర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శివ మహేష్ రబ్బాని సిద్దిక్ రిజ్వాన్ దర్శనాల సుధాకర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడిని - చక్కగా తీర్చిదిద్ది..




## కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## మన ఊరు - మన బడితో పేదల పిల్లలకు నాణ్యమైన విద్య

## పాఠశాల లో 12 రకాల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

## జిల్లాలో 248 పాఠశాలల్లో అభివృద్ధి పనులకు ఏర్పాట్లు

## పథకం బాగు - అమలే అనుమానం

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ, వారికి అవసరమైన సదుపాయాలు, వసతులు కల్పిస్తూ, విద్యలో మరింత రాణించే విధంగా ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో మన ఊరు - మన బడి, పట్టణ ప్రాంతాలలో మన బస్తీ - మన బడి కార్యక్రమాల ద్వారా చర్యలు చేపడుతుంది: జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి.**

**(వెంకటస్వామి కామెర)**

మంచిర్యాల బ్యూరో, :మన ఊరు - మన బడి తెలంగాణ రాష్ట్రంలోనిఅన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వంప్రారంభించిన పథకం. రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య,నమోదు, హాజరు, కొనసాగింపుతోపాటు దశలవా రీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలిక వసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించారు. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు - మన బడి' ప్రణాళికకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఈ కార్యక్రమంద్వారా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి చేయనున్నారు. పాఠశాలల్లో త్రాగునీరు, ఫర్నీచర్, గ్రీన్ చాక్ బోర్డులు, నీటి సౌకర్యంతో పాటు శౌచాలయాలు, విద్యుత్ సరఫరా, సిబ్బందికి, విద్యార్థులకు అవసరమైన ఫర్నీచర్, అన్ని పాఠశాలల భవనాలకు ఒకే విధమైన పెయింటింగ్ తోపాటు పాఠశాలలోని గోడలపై విద్యార్థులను ఆకట్టుకునేలా బొమ్మలు, ప్రహారి గోడలు, పంటశాలలకు షెడ్ల నిర్మాణం, శిథిలమైన తరగతి గదుల స్థానంలో నూతనంగా తరగత గదుల నిర్మాణం, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్ నిర్మాణం, డిజిటల్ విద్యా విధానం, పూర్తి స్థాయిలో పాఠశాలల మరమ్మత్తులు చేపట్టి అన్ని హంగులతో అభివృద్ధి చేసి ఆహ్లాద కరమైన వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం జరుగు తుంది.

**మూడు దశలుగా విభజించి అభివృద్ధి**

మంచిర్యాల జిల్లాలో 248 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చెపట్టనున్నారు . ప్రాథమిక, ప్రాథ మికోన్నత, ఉన్నత పాఠశాలలుగా మూడు దశలుగా విభజించి అభివృద్ధి పనులకు సంబంధించి అంచనా వ్యయం ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధించిన అదికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. వంటశాలలు, ప్రహారీగడలు, మూత్రశాలల నిర్మాణ పనులను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేపడుతారు. అభివృద్ధి పనులకు ఎస్.ఎస్.ఐ. నియమ, నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు తయారు చేయవలసి ఉంటుంది. 30 లక్షల రూపాయల వరకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, 30 లక్షల నుండి 50 లక్షల రూపాయల వరకు ఈ. ఈ., 50 లక్షల నుండి 2 కోట్ల రూపాయల వరకు ఎస్.ఈ. 2 కోట్ల రూపాయలకు మించి చీఫ్ ఇంజనీర్ వరిధిలో వనులు చేపట్టనున్నారు.

**పాఠశాలల అభివృద్ధికి దాతల ద్వారా విరాళాలు**

ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేకమైన యాప్ తయారు చేసిన ప్రభుత్వం .ఈ యాప్ ద్వారా పనులు, ప్రతిపాదనలు ఇతరత్రా జరుగుతాయని అదికారులు పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు, షెడ్యూల్డ్ కులాల సంబంధిత ప్రాంతాలలో 10 శాతం నుండి 15 శాతం ప్రభుత్వం ముందుస్తుగా నిధులు కేటాయించడం జరుగుతుంది. పాఠశాలల అభివృద్ధికి విరాళాలు ఇచ్చే దాతలను గుర్తించి, విరాళాలను సేకరించి పాఠశాలల అభివృద్ధి వనులకు వినియోగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా సమాజంలోని వివిధ వర్గాలు, పూర్వ విద్యార్థులు మొదలగు దాతల ద్వారా నిధులు జమ చేస్తారు. ఎవరైనా దాత 10 లక్షల రూపాయలు ఒక పాఠశాలకు విరాళం ఇవ్వడానికి ముందుకు వచ్చినచో ఒక తరగతి గదికి వారు సూచించిన వ్యక్తి పేరు పెట్టడం జరుగుతుందని, 25 లక్షల రూపాయలు విరాళం ఇచ్చినట్లయితే ఆ దాత సూచించిన వ్యక్తి యొక్క పేరు పాఠశాల యొక్క ఒక బ్లాక్కు పెట్టడం జరుగుతుందని, ఒక కోటి రూపాయలు లేదా ఒక పాఠశాలలో అన్ని మౌలిక వసతుల కల్పనకు ఎంత అయితే ఖర్చు అవుతుందో పూర్తి ఖర్చును విరాళంగా ఇచ్చే వ్యక్తి యొక్క పేరుతో ఆ పాఠశాల యొక్క పేరు మార్చడం జరుగుతుంది.అదేవిధంగా 12 రకాల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలకు పూర్వ విద్యార్థుల సంఘం, పాఠశాల విద్యా కమిటీల ద్వారా అభివృద్ధి వనులను చేపట్టనున్నారు.

**పథకం బాగు - అమలే అనుమానం**

ప్రభుత్వ విధి విధానాలు రాకముందే కొన్ని పాఠశాలలు సెలెక్ట్ చేసుకోవడం జరిగిందనే విమర్శలు వస్తున్నాయి. హరితహారం లో నాటిన మొక్కలు నేడు చెట్లు గా ఎదిగాయి. ప్రతి రోజు ఆకు ,పూత రాల్చడం వలన చెత్తా పేరుకు పోతుంది. ప్రైమరీ పాఠశాల లలో మూత్రశాలలు, మరుగుదొడ్ల కంపు కొడుతున్నాయి. ప్రస్తుతం ప్రతి పాఠశాలకు స్కావెంజర్ పోస్టులు లేక పాఠశాలలను ఉపాధ్యాయులే శుభ్రం చేసుకోవడం జరుగుతుంది. మరికొన్ని పాఠశాల లో విద్యార్థులు పనులు చేస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రతి పాఠశాలకు స్కావెంజర్ పోస్టులు మంజూరు చేయాలి . జిల్లా లో మిషన్ భగీరథ పూర్తిగా విపలమైయింది. పాఠశాలలకు త్రాగునీటి వసతి కల్పించినా మురుగు నీరే వస్తోందని ప్రజలు పేర్కొన్నారు. ఇప్పటి కైనా లోపాలను అదిగ మిస్తేనే మెరుగైన వలితాలు ఆశించవచ్చు.

# తెలంగాణ అమరవీరులకు కు మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తరపున వారి త్యాగాలకు ఘన నివాళి



మధిర ఫిబ్రవరి 15 ప్రజాపాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుమధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన పత్రికా సమావేశంలో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకు లు లితూమాటి నవీన్ రెడ్డిలి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రోజుకు ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటున్నా ఇప్పటివరకు ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం లేదుకెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిరుద్యోగుల శాతం పెరిగిపోయిందిఇందుకు గాను తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కెసిఆర్ గారి జన్మదినాన్ని లినిరుద్యోగ దినోత్సవంగాలి ప్రకటిస్తూ 15 ,16, 17, తేదీల్లో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. 15 వ తేదీన అమరవీరులకు నివాళి అర్పిస్తూ పత్రికా ప్రకటనలి లి16వ తేదీ నిరుద్యోగ దీక్షలి లి17వ తేదీన అన్ ఎంప్లాయిమెంట్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాలో కెసిఆర్ తెలంగాణాలో నిరుద్యోగులను ఎలా మోసం చేస్తున్నాడు వివరిస్తూ ప్రచారం చేయాలి.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది ఏమనగా కెసిఆర్ గారు ఎన్నికల వాగ్దానాలు లో భాగంగా నిరుద్యోగ భృతి 3016 రూపాయలు ప్రకటించారుఒక్కొక్క నిరుద్యోగికి 3016o38 నెలలు ఒక లక్ష 14వేల ఆరు వందల ఎనిమిది రూపాయలు బాకీ ఉంది వాటిని వెంటనే చెల్లించాలిఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలిఇక కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని మాటలతో మాయ చేస్తూ వబ్బం గడుపుతున్నారు అమరుల త్యాగాల పై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలోదళిత భంధు పేరుతో దగా దళిత సీఎం పేరుతోదగా దళితులకు 3 ఎకరాల పేరుతో దగా నిరుద్యోగ భృతి పేరుతో దగా నోటిఫికేషన్ల పేరుతో దగాఇలా తెలంగాణ రాష్ట్రంలో మీడియా ప్రతినిధుల ఎదుట మోసం చేశాడు సకలజనుల ను మోసం చేసిన కేసీఆర్ పుట్టిన రోజును యువజన కాంగ్రెస్ నిరుద్యోగ దినోత్సవంగా పేర్కొంటూ పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలతో ప్రణాళిక రూపొందించటం జరిగింది ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు ఇస్తున్నాముఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూర%శీ%శెట్టి కిషోర్ ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు కోరం పల్లి చంటి సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరు శ్రీనివాస్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్ పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షులు షేక్ బాజీ షేక్ కుదాపీర్ చక్రి యూత్ కాంగ్రెస్ నాయకులు మాగంటి చంటి గొల్లమందల ఉదయ్, సిద్దు, బాణావత్ సాయి కృష్ణ ,కె ప్రకాష్, దోమల సురేష్ ,మధు,సాయి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైనికులను అనుమానించడం దేశద్రోహమే: బిజెపి రాష్ట్ర నేత కసిరెడ్డి భాస్కరరెడ్డి



శేరిలింగంపల్లి- ప్రజాపాలన /న్యూస్ :సైనికులను అనుమానించడం, ప్రశ్నించడం, శతృవులపై చేసిన దాడులకు ఆధారాలు అడుగడం దేశద్రోహమేనని బిజెపి రాష్ట్ర నేత కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఆదర్శనగర్ వద్ద నవయుగ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో పుల్వామా అమరుల సంస్మరణార్థం క్యాండిల్ ర్యాలీ, నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి, జాతీయ పార్టీల అధ్యక్షులు అనుచితంగా మాట్లాడడం క్షంతవ్యం కాదని ఆయన అన్నారు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశంకోసం తమ జీవితాలను త్యాగం చేసిన త్యాగధనులను అనుమానించిన వారి డీఎన్ఏ లో ఏదో లోపం ఉందని ఆయన అన్నారు. రాజకీయాల్లోకి, ఓట్లకోసం సైనికులను చిన్నచూపు చూడటం దారుణమైన విషయంగా ఆయన పేర్కొంటూ, రాజకీయ నాయకులు తమ ధోరణిని మార్చుకోకుంటే భంగపాటు తప్పదని కసిరెడ్డి భాస్కరరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సతీష్ బాబు, రమణియమ్మ, పాండుగౌడ్, శ్రీహరి, సాయిమారుతి, సురేష్, రాంసతీష్, నాయోనిక, దీపక్ కుమార్ తో పాటు అధిక సంఖ్యలో యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.




మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేద్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


# గురుకుల విద్యార్థులకు ఉచిత ల్యాప్ టాప్ ల పంపిణీ



బెల్లంపల్లి ఫిబ్రవరి 15 ప్రజా పాలన ప్రతినిధి: గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత చదువులు చదువుకోవాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.మంగళవారం నాడు స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే ల్యాప్ టాప్ లను ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతూ, జీవితంలో మరొకరికి ఆదర్శప్రాయంగా ఉండాలని, బాగా చదువుకొని కన్న తల్లిదండ్రులకు, చదువులు నేర్పిన ఉపాధ్యాయులకు, దేశానికి, రాష్ట్రానికి, పేరు ప్రతిష్ఠలు తేవాలని ఆయన అన్నారు.అనంతరం 9వ తరగతి చదువుతున్న విద్యార్థి రాసిన "ద ఫ్లైయింగ్ రెయిన్బో" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిన్నయ్య తో పాటు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ , ఎంపీపీ గోమాస శ్రీనివాస్ , వైస్ ఎంపీపీ రాణి-సురేష్ , కన్నెపల్లి జడ్పీటీసీ సత్యనారాయణ , కౌన్సిలర్లు గెల్లి రాయలింగు , బొడ్డు నారాయణ , మండల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు భీమగౌడ్ , శ్రీధర్ , మల్లేష్ , పాఠశాల ప్రిన్సిపల్ సైదులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా ఖైరతాబాద్ లో పలు సేవా కార్యక్రమాలు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ) :ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మూడు రోజుల సంబరాలలో భాగంగా ఖైరతాబాద్ డివిజన్ లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఖైరతాబాద్ ఎం ఎల్ ఏ దానం నాగేందర్....మొదట కుందన్ బాగ్ లోని ఆశ్రయ్ ఆకృతి మూగ చెవిటి బాల బాలికల పాఠశాల పిల్లలతో కేక్ కట్ చేయించి,బట్టలు, పండ్లు పంపిణీ చేసి తదనంతరం నిమ్స్ ఆసుపత్రిలోని క్యాన్సర్ విభాగంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు,ఆ తరువాత ద్వారకాపురి కాలనిలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అభివృద్ధి పథకాలను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు బావుండాలని మూడు రోజుల ముందు నుండి సంబరాలు జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పలు డివిజన్ ల కార్పొరేటర్ లు,టీఆరెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 16, ఫిబ్రవరి 2022


## ఏ మౌలిక సదుపాయాలు ముఖ్యం?

ప్రాథమిక సదుపాయాల రంగంలో ప్రభుత్వ మదుపులకు 2022-23 కేంద్ర బడ్జెట్ గణనీయమైన ప్రాధాన్యమిచ్చింది. పెద్ద, చిన్న మౌలిక సదుపాయాల మధ్య లేదా బడా వ్యాపార సంస్థల ఉత్పత్తి పెరుగుదల, పేద ప్రజల నుంచి డిమాండ్‌ను పెంపొందించడం మధ్య ఒక సమతౌల్యతను సృష్టించాల్సిన అవసరముంది. ఉదాహరణకు మురికివాడలలో మెరుగైన మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల వసతులు, గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాలలో ఉచిత వై-ఫై, మరిన్ని బస్ సర్వీస్‌లు ఇత్యాది సదుపాయాలు పేద ప్రజల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి. కాగితపు సంచులు, అగర్‌బత్తీలు మొదలైన వాటిని తక్కువ వ్యయంతో ఉత్పత్తి చేసి బడా వ్యాపార సంస్థలతో పోటీపడగల శక్తిని వారికి ఆ సదుపాయాలు సమకూరుస్తాయి. బస్ సర్వీస్‌లు అందుబాటులో ఉంటే చిన్నతరహా తయారీదారులు తమ ఉత్పత్తులను శీఘ్రగతిన మార్కెట్‌కు తీసుకువెళ్ళగలుగుతారు. తద్వారా బడా వ్యాపారస్తుల యంత్రోత్పత్తులతో వారు పోటీపడగలుగుతారు. అదేవిధంగా చిన్న పట్టణాలలో ఉచిత వై-ఫై సదుపాయాన్ని సమకూరిస్తే అక్కడి నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు ఆన్‌లైన్ ట్యూషన్లతో ఉపాధి పొందగలుగుతారు. ప్రస్తుతం నెలసరి ఆదాయం కేవలం రూ.20 వేలు మాత్రమే ఉన్న డాక్టర్లు టెలిమెడిసిన్ సేవల ద్వారా మరింత అధికంగా ఆర్జించవచ్చు. అటువంటి మౌలిక సదుపాయాలు పేదల నుంచి డిమాండ్‌ను ఉత్పన్నం చేస్తాయి. బడా వ్యాపార సంస్థల అధికోత్పత్తులను సైతం లాభదాయకమయ్యేలా చేస్తాయి. ఈ నేపథ్యంలో, పెట్టుబడులను పెంపొందించడానికి చేపడుతున్న చర్యలు ఎందుకు సత్ఫలితాల నివ్వడంలేదో మనం అర్థం చేసుకోవాలి. ప్రైవేట్, ప్రభుత్వ పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థ పురోగతిని వేగవంతం చేస్తాయని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తమ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ఉత్పత్తితో ముడివడివున్న ప్రోత్సాహకాలను తయారీ రంగానికి అందించడం గురించి ఆమె నొక్కి చెప్పారు. ఆ చర్య వల్ల పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించడం సాధ్యమవుతుందని ఆమె అన్నారు. అయితే, గత ఏడు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వస్తూత్పత్తిరంగంలో ఉద్యోగాలు అంతకంతకూ క్షీణించిపోతున్నాయి. ఇది మనం విస్మరించలేని వాస్తవం ఉత్పత్తి కార్యకలాపాలలో రోబోల, స్వయం చాలకయంత్రాల పాత్ర పెరిగిపోవడమే అందుకు ప్రధానకారణం.

ఉత్పత్తి కార్యకలాపాలలో నిపుణ కార్మికులను కాకుండా రోబోలను? ఉపయోగించుకోవడమే లాభదాయకమని పారిశ్రామికవేత్తలు విశ్వసిస్తున్నారు. ఈ పరిస్థితిలో పరిశ్రమలకు ప్రభుత్వం మరిన్ని ప్రోత్సహకాలు, పరిశ్రమలు మరింత అధికంగా సరుకులను ఉత్పత్తి చేసినా ఉద్యోగాల సృష్టి జరగడమనేది కల్ల. డిమాండ్ పెరగదు. ఉత్పత్తి చేసిన సరుకులు కంపెనీల గోదాంలలోనే ఉండిపోవడం అనివార్యమవుతుంది.'ట్రి కిల్ డౌన్ థియరీ' (ఉన్నతవర్గాల వారికి, వాణిజ్య, పారిశ్రామికవర్గాల వారికి ఇచ్చే రాయితీలు మొత్తం మీద ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తికి ప్రోత్సాహకరంగా ఉంటాయని, ఇది ఆర్థికాభివృద్ధికి, సంపద సృష్టికి దారితీస్తుందని, దీని ఫలాలు సాధారణ ప్రజలు అందరికీ అందుతాయని చెప్పే సిద్ధాంతం) మీద ఆధారపడడం చాలా ప్రమాదకరమని దివంగత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తరచు అనేవారు. ప్రాథమిక సదుపాయాల రంగంలో మదుపులు ఇతోధికం చేయడం, బడా వ్యాపార సంస్థలకు మరిన్ని ప్రోత్సాహకాలు కల్పించడం మాత్రమే సరిపోదు. సంపన్నుల సానుకూల, పేదల అనుకూల ప్రాథమిక సదుపాయాల మధ్య ఒక సమతౌల్యతను సృష్టించవలసిన అవసరం ఎంతైనా ఉంది.వై-ఫై, బస్సులు మొదలైన పేదల అనుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యంగా మరింతగా మదుపులు చేయడం చాలా ముఖ్యం. ఎందుకంటే భవిష్యత్తులో డిమాండ్ ప్రధానంగా సేవల రంగం నుంచి మాత్రమే వస్తుంది. డిమాండ్ పెరుగుదలకు తయారీ రంగం పెద్దగా ఆస్కారం కాబోదు. ఒక కుబేరుడు, ఒక నిరుపేద మాదిరిగానే రోటీలను మాత్రమే భుజిస్తాడు. కాకపోతే పేదవాడు, సంపన్నుడి కంటే తక్కువ రోటీలను మాత్రమే తింటాడు. ప్రజల ఆదాయాలు పెరిగినప్పటికీ సరుకులకు డిమాండ్ పెరిగే అవకాశం లేదు. సేవల విషయంలో పరిస్థితి పూర్తిగా భిన్నమైనది. సంపన్నులకు టెలి మెడిసిన్, ఆన్‌లైన్ ట్యూషన్స్, సినిమాలు, అనువాదాలు మొదలైన సేవలు చాలా అవసరం. ఆన్‌లైన్ ట్యూషన్లు, టెలి మెడిసిన్ మొదలైన సేవలను ఆటోమేషన్ చేయడం అసాధ్యం. కృత్రిమ మేధ ద్వారా కూడా చేయలేం. ఆంగ్ల భాషలో ఉత్కృష్ట కౌశలాలు ఉన్న యువజనులు మన దేశంలో అసంఖ్యాకంగా ఉన్నారు. వీరు ఆయా సేవలను ప్రపంచ స్థాయిలో అందించగలరు. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి వ్యూహంలో మార్పు చేసుకోవాల్సిన అవసరం ఉంది. సంపన్నుల అనుకూల మౌలిక సదుపాయాలలో కంటే పేదల అనుకూల మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం మరింతగా పెట్టుబడులు పెట్టాలి. మరీ ముఖ్యంగా పేదలు తమ సేవలను ఇంటర్నెట్ ద్వారా ఎగుమతి చేయడానికి వీలు కల్పించే మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అగ్రప్రాధాన్యమివ్వాలి. దీనివల్ల బడా వ్యాపార సంస్థలు ఉత్పత్తి చేసే సరుకులకు సైతం మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతుంది. అప్పుడు ఉత్పత్తితో ముడివడి ఉన్న ప్రోత్సాహకాలతో నిమిత్తం లేకుండానే ఆయా సరుకులను ఉత్పత్తి చేసేందుకు సంపన్నులు మరింతగా మదుపు చేస్తారు.

# సమత్వ తత్త్వమూర్తి - సంత్ రవిదాస్ భక్తి స్ఫూర్తి

## నేడు 'సంత్ రవిదాస్' జయంతి సందర్భంగా..



ఎందరో భక్త కవులు, సామజిక, విభిన్న తత్త్వవేత్తల పుట్టిల్లుమన భారతభూమి. భక్తిని సమాజాన్ని మిలితం చేస్తూ సరికొత్త ఆధ్యాత్మికతను సంఘానికి పరిచయం చేశారు, తాను ఉత్తరదిన అంటరాని చమర్ కులం ( మాదిగ ) అయినా, చెప్పులు కుట్టే వృత్తిలో గడుపుతూనే, సత్బుద్ధి, జ్ఞానబుద్ధి ప్రభోదకుడిగా సంత్ ల సరసన నిలిచి, దేశ విదేశాల్లో నిత్యం పూజలందుకుంటున్న భక్తి విప్లవ కారుడు సంత్ శిరోమణి రవిదాస్ గురించిన ప్రత్యేకతను తెలుగు ప్రజలకు పరిచయం చేయడమే ఈ వ్యాసరచనా ఉద్దేశం. ఎందరో చరిత్ర మడుగున కూరుకుపోయిన సంస్కర్తలు, వారి త్యాగాలను జయంతి వర్ధంతుల సందర్భంగా స్మరించికోవడమే నిజమైన నివాళిగా భావిస్తున్నాను.ఒకవైపు ముస్లిం రాజుల పాలనలో దూరాక్రమణలు, మతమార్పిడు లతో మత విచ్చిన్నం జరుగుతున్న రోజులు, మరోవైపు భారతీయ హిందూ మతంలో కులం కారణంగా అనేక వివక్షలు, అంటరానితనం పాటిస్తున్న రోజులు, ఇంకోవైపు బ్రిటిష్ వలనవాదుల జోరబాట్లు, ఇలాంటి విపత్కర అనైక్యతల వలయంలో జన్మించారు సమతా తత్వవేత్త, భక్తి విప్లవ సంస్కర్త సంత్ రవిదాస్ ముఖ్యలు. వీరి 645 వ జయంతి వేడుకల సందర్బంగా మహాబోధి సాహిత్య వేదిక నివాళులర్పిస్తోంది.

-రవిదాస్ జననం : పుట్టిన తేదీల నిర్ణయంలో కొంత భిన్న సమాచార ముంది, క్రీ శ 1377 లో తల్లి కలశదేవి, తండ్రి సంతోఖ్ దాస్ లకు ఉత్తర ప్రదేశలోని కాశీ వద్ద' సిర్ గోవర్ధన ఆరామ్" అనే గ్రామంలో మాఘ పూర్ణిమ రోజున జన్మించారని, ఇక మరో సమాచారం మేరకు క్రీ శ 1450లో తల్లి కర్మాదేవి, రఘు దంపతులకు వారణాసి (బనారస్ )లో జన్మించారని తెలుస్తోంది. ఏది ఏమైనా మొదటి తేదీలలో ఇప్పుడు వీరి జయంతి నిర్వహించడం జరుగుతోంది.

కులం : రవిదాస్ జన్మించింది భారతీయ సమాజంలో అంటరాని కులమైన 'చమార్ ' (మాదిగ ). వీరి వృత్తి చచ్చిన జంతువుల కలేబరాలను సేకరించి, శుభ్రపరచి, వాటిద్వారా చెప్పులు కుట్టేవారు.

బాల్యం : ఆనాడు రవిదాస్ బాల్యంలో పాఠశాల ప్రవేశం, దేవాలయాలకూ నిషేధం. అందుకే ఏమీ చదువుకోలేక పోయారు. కానీ రవిదాస్ ఉత్తమ ప్రవర్తన, భక్తి, క్రమశిక్షణ లతో ఉండేవారు. ఈ కారణంగా రవిదాస్ దేవాలయాల బైటే నిలబడి, అక్కడ పాడే భక్తి గీతాలు, భజనలు శ్రద్ధగా వింటూ, వాటిని కంటస్తం చేస్కుంటూ, పాడుకొంటూ గడపడం బాగా అలవాటైంది. ఎప్పుడు చూసినా ఇంటివద్ద సంత్ లు, సాదువులతో సాంగత్యం, రోజుల తరబడి వారితో భక్తి, మత విషయాలపై చర్చలు, తెలియనివెన్నో తెలుసుకుంటూ ఉండేవారు. తండ్రికి కుమారుడి ప్రవర్తన నచ్చేదికాదు ఎందుకంటే వయసు వస్తోంది కులవృత్తి నేర్చుకోలేదు, ఇంటిపట్ల బాధ్యత లేదు. ఎంతగా చెప్పిచూసిన పిల్లవాడిలో మార్పేమిలేదు. పెళ్లి చేసినా మారక పోవడం చేత ఇంటినుండి వెళ్లగొడితే, పాకను కట్టుకుని తన భక్తి కార్యక్రమలు కొనసాగించేవారు రవిదాస్.

వివాహం : రవిదాస్ లో ఎన్నిసార్లు చెప్పినా మార్పులేనందున, 12 ఏళ్ల వయసులో రవిదాస్ కు లోనాదేవి తో వివాహం చేస్తాడు. లోనాదేవి చక్కని గుణవతి, భార్యగా భర్తకు అనుగుణంగా నడుచుకునే ఇల్లాలు. అంతేగకుండా భర్త పాడే తత్వాలు, కీర్తనలు తానూ వింటూ, నేర్చుకుని వాటిని భద్రపరచేది. వీరిది అన్యోన్య దాంపత్యం.

రవిదాస్ భక్తి మార్గంలో.. సమతా తత్వం : రవిదాస్ ప్రతిరోజు ఉదయమే గంగానది లో ఈత కొట్టి, స్నానం చెసి రావటం, తాను నేర్చుకున్న భక్తి గీతాలతో, ఎంతో పద్దతిగా గడిపేవారు. పుట్టిన కులం కారణంగా తనను బ్రహ్మణీయ సమాజం ఎన్ని రకాలుగా అవమానించినా, పట్టుదలతో, భక్తి శ్రద్ధలతో ఎదుగుతూ, సంత్ ల స్థాయి కెదిగారు. భారతీయ సమాజం నైతికంగా పతనానికి మూల కారణం బ్రాహ్మణ భావజాలం, కులాల విభజనగా బోధించేవారు. నిజానికి రవిదాస్ గొప్ప రామభక్తుడే, కాని రామునిపై గుడ్డిగా భక్తిని ప్రచారం చేయలేదు. కింది కులాలైన చమర్లు, బంగీల మధ్య సమైక్యత కోరుకున్నాడు. శ్రమజీవులైన మీరు ఒక్కటిగా కలసి జీవించాలన్నారు. అది " తేనెటీగల గుంపును చూసి ఐక్యతను నేర్చుకోండి, వాటిలాగే కలసి జీవించండి, అప్పుడే మిమ్మల్ని వేధించే బ్రాహ్మణ వర్గాలు మీకు దూరంగా భయపడి వుంటారని " అన్నారు. రవిదాస్ బోధనలు కానీ, గేయాలు, భజన గీతాలాపన కానీ తన వర్గమైన పామర జనాన్ని ఎంతగానో ఆకర్శించేవి. అంతే గాకుండా పండితులు, రాజ కుటుంబీకులను సైతం ఆకట్టుకునేవి. వారంతా రవిదాస్ శిష్యులై వారి వెంట నడిచేవారు. ఆనాటి మత మార్పిదుల ఒత్తిడిలో రవిదాస్ పై కూడా ముస్లిం మతం స్వీకరించమని ఎంతో వత్తిడి చేసాడు 'వీర్ సద్ద '. చివరికి రవిదాస్ యొక్క ఆధ్యాత్మిక ప్రభోదాల కారణంగా వీర్ సద్ద ప్రభావితడై తన పేరును రామదాసు గా మార్చుకుని, రవిదాస్ శిష్యులలో ఒకడిగా మారిపోయారు.

అవి రవిదాస్ గీతాలరూపంలో వెలువరించారు. అది వేద ధర్మం ప్రాచీన మైనదని, సత్యమైనదని, నేనెందుకు ఖురాన్ చదవాలని, మిగిలినవన్నీ భ్రమలు కపోల కల్పితలని, వేద వాక్యాలు ఉత్తమ మైనవని, నిర్మలజ్ఞానాన్ని అందించేవని, ఇలాంటి మతాన్ని వీడి, నేనెందుకు ఖురాన్ చదవాలన్నాడు ఎంతో గొప్ప వేద విజ్ఞాన దాసుడు సంత్ శిరోమణి రవిదాస్. వీరికి వేద విజ్ఞానం పట్ల అపారమైన భక్తిశ్రద్ధలుండేవి.

రవిదాస్ బోధనల్లో చైతన్యం : ఈ మతాలు, కులాలు, దేవుళ్ళందరూ మానవత్వం తరువాతేనని ప్రభోదించారు రవిదాస్. తనను తాను చమర్ గా పరిచయం చేస్కుంటూనే ఇలా అంటారు : మేము మసీదును అసహ్యించు కోవడం లేదు, దేవాలయాన్ని ప్రేమించడం లేదు, రెండింటిలో అల్లా, ఈశ్వరుడు, రాముడు ఎవరూ లేరు. వ్యర్థమైన పూజలు పునస్కారాలు వదిలేయాలని, ప్రశాంత మైన మనసుతో ప్రజలకు సేవ చేయాలన్నారు. అక్కడ కులమత ప్రస్తావన ఉండకూడ దన్నారు. ఈ కులాలను దేవుడు సృష్టించలేదు. బ్రహ్మణులే వారు కూచుని తినడానికి, సేవలు చేయించు కోడానికి, ఈ వర్ణ వ్యవస్థను సృష్టించి, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర కులాలుగా, బానిస శూద్రులుగా వేర్పాటు చేశారు. మనిషి పీల్చే గాలి బ్రాహ్మణుడైనా, అస్పృశ్యుడైనా ఒకటే కదా అన్నారు. బ్రహ్మణాధిపత్యం చాలా కఠినంగా వున్న రోజుల్లోనే, బ్రహ్మనిజంపై వ్యతిరేకించారంటే మాటలు కాదు. ఎన్నో వ్యతిరేకతలను ఎదుర్కొంటూనే వ్యక్తిత్వంతో నిలదొక్కుకున్నారు రవిదాస్. గుణ రహితుడైన బ్రాహ్మణుడికంటే, చండాలుడైన గుణవంతుడిని పూజించటం మేలన్నాడు. మనిషి కులాన్ని బట్టి ఉన్నతుడు కాలేడని, చేసే పనులనుబట్టి, వారి గుణాన్ని బట్టి గొప్పవారిగా గుర్తింప బడుతారన్నారు రవిదాస్.

బౌద్ధం -రవిదాస్ భక్తి మార్గం : బౌద్ధం ప్రభోదాలు, సాహిత్యం ఆనాటి పాలకులపైనే కాకుండా సమాజం పై కూడా విపరీత ప్రభావం చూపింది. ఆ తర్వాతి కాలంలో సంత్ రవిదాస్ భక్తి మార్గం, సాహిత్యం కూడా బుద్దని బోధనల ప్రభావమేనని స్పష్టంగా తెలుస్తోంది. బుద్దని అష్టాంగ మార్గాలు, రవిదాస్ సాధన మార్గానికి సమీప పోలికలు కన్పిస్తాయి. బౌద్ధ భిక్షువుల ద్వారా సాధువులు జ్ఞానాన్ని పొందినట్లుగా అవగతమౌతుంది.

సంత్ రవిదాస్ అష్టాంగ మార్గాలు ఈ విధంగా వున్నాయి : సదన్, సేవా, సంత్ -సాధువు ఈ మూడు బాహ్యాంగాలు, పేరు, ధ్యానం, ఇష్టం లేదా కోరిక ఈ మూడు లోపల వున్నవి, ఇక ప్రేమ, విలయ్ (సంధి ) ఇవన్నీ రవిదాస్ బోధించినవి.

వీరిద్దరూ సమసమాజాన్ని కోరుకున్నారు, వీరి మార్గం లక్ష్యం ఒక్కటే, కర్మ కాండలను వ్యతిరేకిస్తారు, మూఢ నమ్మకాలను, బ్రాహ్మణాధిపత్యాన్ని, దురాచారాలను, భక్తి పేరిట మోసాలను ఖండించారు.

పంచశీల సామీప్యతలు :

రవిదాస్ భోదనలోకూడా .. జీవహింస చేయరాదు, అత్యాశ కూడదు, స్త్రీ ఏక పతివ్రతం పాటించాలి, అసత్యాలు మాట్లాడరాదు, మధ్యపానీయాలు సేవించిరాదు. వీటి గురించి పూర్తిగా వివరిస్తూ.. 1)జీవం బ్రహ్మ సమానమన్నారు, 2)మనిషి కష్టార్జితంతో జీవించాలి,

3) కామక్రోధ మోహాలతో జీవితాలు నాశనం చేసుకోరాదు 4)సత్యం పలుకని వారి జీవితాలు మరణించిన వారితో సమానం 5)శుద్ధ గంగాజలంతో తయారు చేసిన మద్యపానీయమైనా సరే దానిని కూడా ఎవ్వరూ సేవించరాదు.. ఇలా రవిదాస్ తన పంచశీలను ప్రజలకు తెలిపారు.

రవిదాస్ ద్వారా స్త్రీలలో విప్లవం :

అప్పటి సాంఘిక కట్టుబాట్లలో స్త్రీ ని సాధువుగా మారడానికి హిందూ ధర్మ శాస్త్రాలు అంగీకరించవు. స్త్రీలకు సమానత్వం,విద్య నిషేదం, . అలాంటి రోజులలో సంత్ రవిదాస్ బోధనలకు ఆకర్షితులై, కట్టుబాట్లు తెంచుకుని రాజరికపు రాణులనుండి, సాధారణ స్త్రీలు కూడా స్వచ్ఛందంగా ముందుకు సంత్వల ద్వారా దీక్ష తీస్కుని సన్యాసినులుగా మారారు. అది విప్లవాత్మకం.

సంత్ రవిదాస్ కు పునర్వైభవం -. అంబేద్కర్ ప్రముఖ పాత్ర :

నిజానికి భారత రాజ్యాంగకర్త . అంబేద్కర్ కృషి వల్లనే భారతీయ మతంలో ఆధునిక మార్పులు చోటు చేసుకున్నాయి. బౌద్ధం స్వీకరించిన తర్వాతే భారత్ లో పుట్టి విదేశాల్లో విస్తరించి, తిరిగి భారత్ లో విరాజిల్లుతోంది, ప్రజల్లో చైతన్యం కలిగిస్తోంది. అంబేద్కర్ గురువులుగా స్వీకరించిన వారిలో భక్త కబీర్, సంత్ రవిదాస్ లుండటం విశేషం. సంత్ రవిదాస్ పుట్టుక కారణంగా, సరైన గుర్తింపు లేని రోజుల్లో, వారిని పునర్వైభవానికి తీసుకు వచ్చారు అంబేద్కర్ కృషి వల్ల.

శోభా యాత్రలు : హిందూ మత చాందసాల నెదురించిన రవిదాస్ గౌరవాన్ని, విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే " గురువిదాస్ శోభా యాత్రల " ఆనవాయితీని ఏర్పాటు చేసి, మొట్టమొదట ప్రారంభించినది %ఎతీ% అంబేద్కర్ కావడం గొప్ప విశేషం. ఢిల్లీలో ప్రతియేటా రవిదాస్ జయంతి ఉత్సవాలను శోభాయాత్రల పేరిట నిర్వహణ కోసం %ఎతీ. దీ=% అంబేద్కర్ ఆధ్వర్యంలో " గురు రవిదాస్ జయంత్యుత్సవ కమిటీ "ని ఏర్పాటుచేశారు. తానే దీనిని రిజిస్ట్రేషన్ కూడా చేయించి, ప్రతియేటా ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు జరిగేలా, కమిటీకి నియమ నిబంధనలు, విధి విధానాలు రూపకల్పన చేశారు అంబేద్కరే. మొట్టమొదటి శోభాయాత్ర ఢిల్లీలోని ఎర్రకోట నుండీ ప్రధాన వీధులగుండా సాగుతూ దేవ్ నగర్ లోని" రవిదాస్ విశ్రామ ధామం " లో "అంటరాని కులాల సమైక్య ర్యాలీ ' తో ఘనంగా ముగిసింది. ఈ శోభయాత్రల కెందరో మేధావి వర్గం వారు భాగస్వాము లయ్యారు. శోభయాత్రల నిర్వహించే ప్రక్రియను పంజాబ్ నుండే గాకుండా యావత్భారత మంతటా నిర్వహించడం విశేషం. శోభయాత్రల కమిటీలు దేశమంతటా ఏర్పటై, కింది కులాల్లో చైతన్యం, ఐక్యత బలపడుతూ, బల నిరూపణ వరకూ వచ్చింది. ఏనుగుల ప్రదర్శన ఏర్పాటు అనేది కూడా మరో చరిత్రాత్మకం. (అప్పటికే అంబేద్కర్ ఆలోచన విధానం లోనే ఏనుగుకు ఇచ్చిన ప్రాముఖ్యత ఓ రాజకీయ పార్టీగుర్తుగా, బహుజన సంకేతం కావడం ఆయన దార్శనికతకు నిదర్శనం. ) దశాబ్దాల క్రితమే అంబేద్కర్ ఎంతో విశాల దృక్పథం తో సంత్ రవిదాస్ జీవితాన్ని స్ఫూర్తి గా తీస్కొని, వారి యాత్రలకు తానే ప్రచార బాధ్యతలు స్వీకరించడం అనేది నేటి అంటరాని కులాల వారందరూ ఆదర్శంగా తీసుకోవాలి.బౌద్ధ సిద్ధంతాలు, రవిదాస్ భక్తి ఉద్యమాలు రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కు కీలక పాత్ర పోషించాయనటంలో సందేహం లేదనుకుంటాను.

అంబేద్కర్ రాసిన "అంటరానివారు ఎవరు? ఎందుకు?" గ్రంధాన్ని సంత్ రవిదాస్ మరియు అస్పృశ్య కులాల సంత్ లకు అంకిత మిచ్చారు. ఢిల్లీ లోని రాంలీలా తర్వాత అతి గొప్పగా చెప్పుకునేది గురురవిదాస్ జయంతి శోభయాత్ర కావడం చరిత్రత్మకం. ఢిల్లీలోని కరోల్ బాగ్, దేవ్ నగర్ లో ఉన్నటువంటి గురురవిదాస్ దేవాలయాల స్థలాలను అంబేద్కరే కొని ఇచ్చాడంటే వారి సమైక్య భావనకు నిదర్శనం.రవిదాస్ జీవితంలో మరికొన్ని : రవిదాస్ ఆలోచన లను ప్రజల్లోకి ప్రచారం చేసిన ముగ్గురు..ఆది హిదూ ధర్మం స్వామి అచ్యుతనంద, ఆది ధర్మ నంస్థపకులు బాబా మంగురామ్,అంబేద్కర్ (రాజ్యాంగనిర్మాత ).రవిదాస్ పుట్టిన ఉత్తరప్రదేశ్ కాకుండా పంజాబ్ రాజస్థాన్ కు చెందిన సిక్కులు గురూజీని తమ మతంలో రూపంగా భావించారు. బెహంజి మాయావతి ఒక జిల్లా కు 'గురురవిదాస్ నగర్ ' పేరిట నామకరణం చేశారు. రవిదాస్ జన్మస్థలం నేడు పుణ్యక్షేత్రం. ఇక్కడొక పాఠశాల, గురులంగర్, భక్తుల వసతి కొరకు ధర్మశాలలు ఏర్పాటు చేశారు. దేశ విదేశాల్లో రవిదాస్ దర్శనీయ క్షేత్రాలున్నాయి. .'రవిదాస్ సభ' పేరిట సంఘాలున్నాయి. తర్వాతి కాలంలో 'ఇండియన్ వెల్ఫేర్ అసోసియేషన్ 'ఏర్పాటు, ఇందులో సంత్ రవిదాస్, అంబేద్కర్ ల సమైక్య ప్రచారానికి అంకురార్పణ జరిగింది. 1968లో ఉల్వేంటన్ లో 'రవిదాస్ మందిరం' సిక్కుల గురుద్వారా తరహాలో నిర్మితమైంది ఇందులో గురురవిదాస్, గురునానక్,వాల్మీకి ఈ ముగ్గురి ఫోటోలున్నాయి.చివరి దశలో రవిదాస్ : చిత్తోడ్ మహారాజు ఆహ్వానం మేరకు రవిదాస్ దంపతులు చిత్తోడ్ వెళ్లి అక్కడే కొంతకాలం వున్నారు. ఆ కోటలోనే తన 120వ యేట ఈ లోకం వీడి, శాశ్వతంగా విశ్వంలో కలసిపోయారు. తాను జీవించిన కాలంలో ఎలాంటి స్వార్థంలేకుండా, నిరాడంబర జీవితాన్ని గడిపారు. నమ్మిన భక్తి మార్గం లోనే, సమాజం కోసమే తన జ్ఞాన బోధలతో ప్రజల మధ్యనే గడిపారు.

రవిదాస్ ప్రవచనాలు :

సంత్ రవిదాస్ ఎన్నో ప్రవచనాలు, సమతా బోధలు చేశారు, వాటిలో ఎవరూ ఎవరినీ కులం అడుగరాదు,

-శ్రామికులు కష్టించి పనిచేసి ధనం సంపాదించి, మీ దరిద్రం పోగొట్టుకోవాలి , -మూఢనమ్మకాలు, మూఢ భక్తి విడనాడాలి

-కులాలను దేవుడు సృష్టించలేదు

- మనిషి కులాన్ని బట్టి ఉన్నతుడు కాలేడు, గుణంతో పనులతో గొప్పవాడవుతాడు.

మీరాబాయి శ్రీ కృష్ణుడికోసం ప్రార్థనలు చేసిన మండపంలోనే రవిదాస్ యొక్క పాద చిహ్నాలు భక్తులందరికి దర్శనీయం

రవిదాస్ దేవాలయాలు దేశ విదేశాలలో ధార్మిక, సామాజిక, శ్రద్దా కేంద్రాలుగా ప్రేరణ కేంద్రాలుగా స్ఫూర్తి నిస్తున్నాయి. 120 సంవత్సరాలు తనకులవృత్తి చెప్పులు కుట్టుకుంటూనే జీవితాన్ని కొనసాగించాడు సంత్ రవిదాస్. భక్తి మార్గంలో అత్యంత పవిత్రంగా ఆచరించారు. వీరి భక్తి తత్త్వం సమత్వ సమాజాన్ని కోరుతుంది, భక్తి మార్గం ద్వారా సామాజిక మార్పును ఆశించాడు. అది నాటికీ నేటికీ ఎప్పటికీ భారతీయ విశిష్టతకు సంత్ రవిదాస్ జీవితం కులమతాల కతీతమైన, పరమ పవిత్ర సర్వ వేద మంత్రం. సదా మనమందరం పఠిస్తూ, పాటిస్తూ, ప్రచారం చేస్తే అదే సంత్ శిరోమణి రవిదాస్ కు మనం సమర్పించే నిజమైన ఘనమైన నివాళి.


**దాసన్నగారి కృష్ణమూర్తి**
**మహాబోధి సాహిత్య వేదిక,**
**అనంతపురం,**
**9492623578**

## ఆరోగ్యలక్ష్మి యాప్ పై అంగన్వాడీలకు అవగాహన



మధిర ఫిబ్రవరి 17 ప్రజా పాలనప్రతినిధి మండల పరిధిలో మంగళవారం నాడుఅంగన్వాడి టీచర్లకు ఆరోగ్య లక్ష్మీ యావ్ పై మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శారదా శాంతి మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలపై అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, కచ్చితంగా బరువు, ఎత్తులను వేయాలని ఆమె కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు యాప్ ద్వారా తెలియజేయాలని అని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పర్సనల్ సిడిపిఓ వీరభద్రమ్మ పాల్గొన్నారు.

## కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేసిన కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి



మేడిపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ బుద్ధానగర్లో జనావాసాలు పెరగడంతో విద్యుత్ సప్లైకు సరిపడా విద్యుత్ స్తంభాలు లేక కనెక్షన్ ఇవ్వడానికి మరియు వీధి దీపాలు అమర్చడానికి సరిపడ విద్యుత్ స్తంభాలు లేవని కొత్తవి అమర్చమని సమస్యను కాలనీ వాసులు కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన కార్పొరేటర్ అధికారులతో చర్చించి సమస్యకు శాశ్వతంగా పరిష్కారించడానికి రోడ్డు నంబర్ 1, 2 , 4,6 వద్ద 5 చోట్ల కొత్త విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కరానికి తక్షణమే సహకరించిన మున్సిపల్ కార్పొరేషన్ కరెంటు డిపార్టుమెంటు అధికారులకు, సిబ్బందికి కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఆదిత్యమోహన్, ప్రమోద్ రెడ్డి , మహెష్ , నర్సింహారెడ్డి,ఇంద్ర రెడ్డి , రఘురాములు, విశ్వేశ్వరు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజలందరు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 15 ఫిబ్రవరి ప్రజాపాలన : మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో ఆర్థిక అక్షరాస్యత పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 15 నుండి 19 వరకు గో - డిజిటల్,గో - సెక్యూర్ అనే నినాదంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఇట్టి కార్యక్రమాలలో పాల్గొని అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ రాంబాబు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి వ్యక్తికి ఆర్థిక అక్షరాస్యత సందేశాలను అందించాలనే ఉ ద్యేశ్యంతో ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వికారాబాద్, తాండూర్, కొడంగల్, దోమ మరియు కోటపల్లి మండల కేంద్రాలలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. అవగాహన కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రజనిధులు, అధికారులు పాల్గొని సహకరించాలని కోరారు. తద్వారా ప్రజలకు సులభంగా బ్యాంకు డిజిటల్ సేవలు చేరువవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ మేనేజర్ విజయ్ కుమార్, కనెరా బ్యాంకు మేనేజర్ సింగరాజు, యూనియన్ బ్యాంకు మేనేజర్ సర్ఫారాజ్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రామానుజ చారీ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు భూములను కాపాడండి

## రెవెన్యూ నీటిపారుదల శాఖ నిర్లక్ష్యం వీడండి



జన్నారం రూరల్, ఫిబ్రవరి 15, ప్రజా పాలన: మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోవడం లేదని , రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల తీరుపట్ల ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ నాయక్ మండిపడ్డారు. గళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసినమండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాదాడి సరోజన తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలం లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుపై చర్చ జరిగింది. వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి ని అయాశాఖల అదికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాహసిల్దార్ ఆఫీస్ సమీపంలోని సర్కారు భూమితో , పాటు పోన్కల్ ఊర చెరువు కబ్జా గురవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తుల కాపాడాల్సిన బాధ్యత అధికారుల పై లేదా అని ప్రశ్నించారు. అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ స్థలాలపై అసెంబ్లీలో మాట్లాడినా అధికారులలో స్పందన కరువైందని న్నారు. ఇలా ఐతే ప్రజలకు ఎలాంటి న్యాయం చేస్తారని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు, గ్రామాల్లో కరెంటు సమస్య తీవ్రంగా ఉందని, తరచుగా విద్యుత్ వైర్లు కిందకి వేలడుతుండటం వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. దీనిపై ట్రాన్స్కో ఏఈ కలీం కు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని సభ్యులు పేర్కొన్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల విన్నపాలు దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించాలని కోరారు. రానున్న వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు., ఈ సమావేశంలో తాసిల్దార్ పుష్పలత , ఎంపీడీవో అరుణ రాణి, అధికారులు, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



**పలు కార్యక్రమాలలో పాల్గొన్న రేఖానాయక్**

జన్నారం రూరల్, పిబ్రవరి 15, ప్రజాపాలన:ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ మండలం లో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలుగ్రామాలు సందర్శించి అయా గ్రామాల్లో నిర్వహించిన అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ 283 వ జయంతి వేడుకల్లో బాగంగా మండల కేంద్రం లో లంబాడ కులస్తులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సేవాలాల్ జెండా ను ఆవిస్కరించారు. అనంతరం చంద్రు నాయక్ తండా లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైద్రాబాద్ లో బంజారాల కోసం బంజారా భవనం గత యాడది ప్రారంభోత్సవం చేసుకున్నాం అన్నారు. ఇప్పటికే ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో బంజారా భవనం ప్రారంభం కొద్దీ రోజుల్లో కానుంది తెలిపారు. అదేవిధంగా జన్నారం మండల కేంద్రం లో ముఖ్య మంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలలో బాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం బవనం ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్ నిరంతరం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం కవ్వాల్ గ్రామంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మతల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొననున్నారు. మొక్కులు తీర్చుకొనేందుకు వచ్చిన బక్తులతో కలిసి ఎల్లమ్మతల్లి కి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మా దాడి సరోజన రవీందర్రావు , వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి బుచ్చన్న, వైస్ చైర్మన్ సిటిమల భరత్ కుమార్, కో- ఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, తిమ్మాపూర్ సర్పంచి డాడీ గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, పొన్కల్ సర్పంచ్ జక్కు భూమేష్, నాయకులు సిందం చంద్రయ్య, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల తోపాటు ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే: నెన్నెల ఎస్ ఐ సౌమ్యా రెడ్డి




బెల్లంపల్లి ఫిబ్రవరి 15 ప్రజా పాలన ప్రతినిధి: ప్రజల సమస్యల పరిష్కారం , భద్రతతో పాటు ప్రజల ఆరోగ్యం కోసం కూడా పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని నెన్నెల ఎస్ఐ సౌమ్య రెడ్డి అన్నారు. మంగళవారం నాడు రామగుండం పోలీస్ కమిషనరేట్ బెల్లంపల్లి సబ్ డివిజన్ లోనీ నెన్నెల పోలీస్ స్టేషన్ పోలీసులు, చైల్డ్ లైన్ వారి సహకారంతో కొత్తూరు గ్రామం లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ సౌమ్యా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి, పోలీస్ ఉ న్నది మీకోసం, మీ భద్రత కోసమే, మీ ఆరోగ్యం కోసం అనే నమ్మకం కలగడం కోరకు ఫ్రెండ్లీ పోలీసింగ్, కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. పోలీసు ఎన్నో సేవా, కమ్యూనిటీ, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తు ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేస్తూ అందుబాటులో ఉ ంటుందనీ అన్నారు. ప్రజల శాంతి భద్రత తో పాటు ఆరోగ్యాన్ని కాపాడడం కూడా ముఖ్యంగా భావించి నిపుణులైన డాక్టర్ల బృందాన్ని పిలిపించి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. వచ్చిన అందుబాటులో ఉన్న వైద్యులచే వివిధ రకాల తమ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలను చేపించుకొని మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ఆ సమస్యలను తొలగించుకోవాలని సూచించారు. మారుమూలన ఉన్న గ్రామాల్లో ఉంటున్న ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈ ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేశామని,ఉచిత వైద్య శిబిరాని కి అడగానే వచ్చిన నేన్నెల ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ రవికుమార్ కు, వారి సిబ్బందికి ,చైల్డ్ లిన్డ్ డైరెక్టర్ జిజో బృందం సభ్యులకు, ఎంపీపీ రమాదేవి కి, సహచర పోలీస్ సిబ్బందికి మండలంలోని ప్రజాప్రతినిధులకు, క్యాంపు విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సంత్ రవిధాస్ జయంతి వారోత్సవాలు



మంచిర్యాల జిల్లా (తాండూర్) ,పిబ్రవరి15, ప్రజాపాలన : మండలంలోని సేవాజ్యోతి అనాథ శరణాలయంలో బిజెపి ఎస్ సి మోర్చ ఆధ్వర్యంలో అరటి పండ్లు బ్రేడ్ స్వీట్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంలో బిజెపి ఎస్ సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి మాట్లాడుతూ సంత్ రవిదాస్ కవులలో ఆధ్యాత్మిక భావాలు కాకుండా సామాజిక భావాలు . బానిస భావాలనువ్యతిరేకించారు.మానసిక భానిసత్వాన్ని కుల భానిసత్వాన్ని శారీరక భానిసత్వాన్ని వ్యతిరేకించారు మనిషి స్వతంత్రుడై గౌరవమైన ఆలోచన్లతో జీవించాలని తలవంచి జీవించే ఆలోచన్లు నిరాకరించారు. ప్రతి మనిషి చైతన్యంతో ఉండాలని వారు అన్నారు.రవి సంతుదాస్ తన కవిత్వంతో తన పాటలతో సమాజాన్ని మేలుకొలిపారు.ఆధ్యాత్మిక సంత్ రవిధాస్ అంటరాని వారి కోసం ఉద్యమాన్ని నడిపారు.సాంఘిక అభివృద్ధి కోసం కృషి చేశాడు.ఈ కృషిలో సామాన్యులే కాకుండా శ్రీ కృష్ణుని భక్తురాలైన అంతపురా వాసి మీరభాయ్ లాంటి వారెందరో రవిధాస్ భక్తి ఉద్యమంలో భాగస్వాములయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్ సి మోర్చ మండల అధ్యక్షులు దగం శ్రీకాంత్ రాష్ట్ర నాయకులు చిలువెరి శేషగిరి,జిల్లా కార్యవర్గ సభ్యులు కేసెట్టి విజయ్ ,అసెబ్లీ నాయకులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, మండల ప్రధాన కార్యదర్శి దూడపక భారత్,ఉప అధ్యక్షులు కోమడ్ల శ్రీనివాస్ , బి.సి. మోర్చ మండల అధ్యక్షులు తాండూరు సాయిరాం ,రాచర్ల సాయి రామ్ బాపు,గంగారాం, సేవా జ్యోతి నిర్వాహకులు గజెల్లి శ్రీదేవి మల్లేషం తదితరులు పాల్గొన్నారు..

# సైన్స్ సంబరాలు



మధిర ఫిబ్రవరి 15 ప్రజా పాలన ప్రతినిధిచెకుముకి సైన్స్ సంబరాలు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడే చెకుముకి సైన్స్ సంబరాలు ఈ సంవత్సరం కూడా ఆన్లైన్లో నిర్వహించబడుతుంది దీనికి సంబంధించిన గోడ పత్రికను మధిర మరియు ఎర్రుపలెం మండల విద్యాశాఖధికారి %్%. ప్రభాకర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా %వీజూ% మాట్లాడుతూ విద్యార్థులు దాగి ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు చెకుముకి ప్రతిభ పరీక్ష తోడ్పడుతుందని కావున మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు చెందిన 8,9, 10 తరగతుల తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు తప్పకుండా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది దీనికి సంబంధించి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఈనెల 18వ తారీకు వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే 20వ తారీకు ఆదివారం పరీక్ష 8 గంటల నుండి ఇ 9:30 గంటల స్మార్ట్ ఫోన్లు,లాప్ టాప్, కంప్యూటర్ లో వ్రాయవచ్చు అని తెలియజేయటం జరిగినది..ప్రజలలో మూఢనమ్మకాలను తొలగించి శాస్త్రీయ వైఖరి పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక ముఖ్య లక్ష్యం అని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి %ఖ%. రామారావు తెలియజేశారు,ఈ కార్యక్రమంలోలోటీవీఎం ప్రధానోపాధ్యాయులు నారాయణ , %ూ%. వెంకటేశ్వరావు %ఎ%. చంద్ర శేఖర్, రాజేంద్ర ప్రసాద్,అనిత,సురేష్,పుల్లా చారీ తదితరులు పాల్గొన్నారు

## చాలా మందిని ముఖ్యమంత్రులు చూశాను.. నా అనుభవంలో కేసీఆర్ దైవ స్వరూపం: కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి -ప్రజా పాలన / న్యూస్తెలంగాణ రాష్ట్ర సాధకుడు, అభివృద్ధి ప్రదాత, ప్రియతమ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా, మూడు రోజుల జన్మదిన వేడుకలలో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొండాపూర్ డిస్ట్రిక్ట్ ఏరియా హాస్పిటల్ నందు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ రోగులకు పలు రకాల పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లను పంచటం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ..ప్రాణాలకు తెగించి, కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించిన గొప్ప యోధుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు అండగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, మన తెలంగాణ రాష్ట్రాన్ని మన దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఘనత దక్కుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి ఫలాలను ప్రజలకు చివరి వరకు అందేలా వ్యవస్థను తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, రాష్ట్ర ప్రగతిని మున్ముందుకు తీసుకోపోవాలని ప్రజలు కోరుకుంటున్నారని నాకున్న అనుభవంలో ఇలాంటి ముఖ్యమంత్రిని చూడలేదు అని ప్రజలపై ప్రేమ పరిపాలన విధానం గా పరిపాలించే నాయకుడు ఎవరు లేరని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు తెలంగాణ అభివృద్ధి చెందలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఈ విషయం రాష్ట్ర ప్రజలు ప్రతిపక్ష నాయకుడు ప్రతి ఒక్కరికి తెలుసనిరాజకీయ లబ్ది కోసం పదవులు పొందాలని దురాశతో కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడుతున్నారని. ఈ విషయం రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసు అని దేశం గర్వించదగ్గ నాయకుడిగా చరిత్రలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచిపోతారని హమీద్ పటేల్ అన్నారుఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా కొండాపూర్ ఏరియా డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వరదచారి, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు అబ్బుల కృష్ణగౌడ్, జనరల్ సెక్రటరీ పేరుక రమేష్ పటేల్, సెక్రటరీ జె. బలరాం యాదవ్, తెరాస సీనియర్ నాయకులు అన్నం శశిధర్ రెడ్డి, రూప రెడ్డి, తాడెం మహేందర్, శ్రీరామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, న్యూ పీజేఆర్ నగర్ ప్రెసిడెంట్ వెంకటి, తిరుపతి యాదవ్, కృష్ణ సాగర్, సాయి శామ్యూల్ కుమార్, గణపతి, డా. మల్లేష్, డా. రమేష్, మంగమ్మ, శ్యామల, గిరి గౌడ్, యాదగిరి, వెంకట్ రెడ్డి, కాశెట్టి అంజి, సయ్యద్ ఖాసీం, వివి రావు, షేక్ రఫీ, ఎస్వీయన్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కోటపల్లి మండలంలో అన్నదానం



వికారాబాద్ బ్యూరో 15 ఫిబ్రవరి ప్రజాపాలన : తెలంగాణ ఉద్యమ సారథి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించడానికి అహర్నిశలు కృషి చేశారని కోటపల్లి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ కొనియాడారు. మంగళవారం కోటపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీఎం కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని మండల టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. తొలిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని స్పష్టం చేశారు రెండవరోజు మూడవ రోజు ఆసక్తికర కార్యక్రమాలు నిర్వహించనున్నామని వివరించారు. మండల పరిధిలోని ప్రతి కార్యకర్త సమాజానికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఏఎంసి చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు, రైతుబంధు అధ్యక్షుడు, ఎంపిటిసిలు, సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెరాస పార్టీ మండల అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ



మేడిపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిప్యూటీ డీఎంహెచ్వో నారాయణరావు, డాక్టర్లు సౌందర్య లత, స్వప్నిక, మెడికల్ సూపర్వైజర్ భోగ ప్రకాష్ లతో కలిసి ఆశా వర్కర్లకుస్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. అనంతరం ఉప్పల్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మూడు రోజుల జన్మదిన వేడుకలో భాగంగా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, టీఆర్ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, జనంపల్లి వెంకటేశ్వర్రెడ్డి, గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్, గంగిడి కృష్ణారెడ్డి, చింతల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## యువత పై మాదక ద్రవ్యాల ప్రభావం అనే అంశం పై విద్యార్థులకు అవగాహన



మధిర ఫిబ్రవరి15 ప్రజా పాలన ప్రతినిధి :మధిరమున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు టీవీ ఎం స్కూల్లో ఈరోజుస్థానిక లో జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు యువతపై మాదకద్రవ్యాల ప్రభావం మరియు వాటి మీద అవగాహన సదస్సులు టౌన్ ఎస్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది . ఈ సందర్భంగా ఎస్ ఐ సతీష్ కుమార్ మాట్లాడు తూ విద్యార్థులు మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు మరియు ఎక్కడైనా వీటి గురించి మీకు సమాచారం తెలిసిన మాకు తెలియపరచండి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# యువత దేహ దారుఢ్యాన్ని పెంచుకోవాలి

**ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు టి ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 15 ఫిబ్రవరి ప్రజాపాలన : దేహదారుఢ్యంతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు మిస్టర్ వికారాబాద్ వ్యవస్థాపకులు టి ఆనంద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి వేడుక వేదికలో సోమవారం రాత్రి మిస్టర్ వికారాబాద్ బాడీ బిల్డింగ్, మెన్స్ ఫిజిక్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా టి ఆనంద్ మాట్లాడుతూ నేటి యువత టీవీ లకు వ్యసనాలకు బానిసలు కాకుండా శరీర దారుఢ్యానికి సంబంధించిన ఎక్సర్ సైజులను చేయాలని సూచించారు. తిండి కలిగితే కండ కలదోయ్ కండ కలిగితే దేహం బాగుపడునోయ్ హితోక్తి ని గుర్తు చేశారు. దేహదారుఢ్య పోటీలలో సుమారు 150 మంది పోటీదారులు పాల్గొన్నారని స్పష్టం చేశారు. యువతలో చైతన్యవంతం తీసుకొని రావడానికి దేహదారుఢ్య పోటీలను నిర్వహించడం నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. శారీరక శ్రమ లేక నేటి యువత ఆస్పత్రుల పాలవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. బాడీ బిల్డింగ్ పోటీలు మంచి స్పోర్ట్స్ గా నిలుస్తాయని కొనియాడారు. ఒక బాడీ బిల్డర్ గా తయారు కావడానికి పౌష్టికాహారం, కఠోర శ్రమ, అంకితభావం, సమయపాలన, దృఢ సంకల్పం, సాధించాలనే పట్టుదల ఉండాలని వివరించారు. వికారాబాదులో బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహించడానికి ప్రధాన కారణం నేటి యువతలో చైతన్యం తేవడానికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాడీ బిల్డింగ్, మెన్స్ ఫిజిక్ పోటీలకు అంతర్జాతీయ న్యాయమూర్తులు సీమబ్ అజీమ్, మహమ్మద్ నజీర్, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ సాబీర్ ఎంతో చాకచక్యంతో జడ్జిమెంట్ చేశారని తెలిపారు. బాడీ బిల్డింగ్ లో ప్రథమ బహుమతి నితిన్ రెడ్డి తాండూర్, ద్వితీయ బహుమతి వసీం బాబా వికారాబాద్, తృతీయ బహుమతి విశాల్ తాండూర్. మెన్స్ ఫిజిక్ లో ప్రథమ బహుమతి నితిన్ రెడ్డి తాండూర్, ద్వితీయ బహుమతి అశోక్ వికారాబాద్ లకు మెమెంటో సర్టిఫికెట్ అందజేశారు. బాడీ బిల్డింగ్ లో ద్వితీయ బహుమతి పొందిన వ్యాసం బాబా వికారాబాద్ మాట్లాడుతూ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు పి ఆనంద్ సహకారంతో ప్రోత్సాహంతో నేను ద్వితీయ బహుమతి పొందిన కలిగినందుకు అతనికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు భవిష్యత్తులో నా ఎదుగుదలకు పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నాను. ఎఐఎంఐఎం నాయకులు మిర్జా ఫెరోజ్ బేగ్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం అన్ని జిల్లా ల బాడీ బిల్డర్లు పాల్గొనేలా కృషి చేస్తామని అన్నారు. బాడీ బిల్డింగులో పాల్గొనే వారందరూ ఇప్పటి నుండే అభ్యాసం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ది లైట్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ సామ్ శరణ్ (నాని), సభ్యులు అరుణ్ గౌడ్, ఎఐఎంఐఎఐ నాయకులు మిర్జా ఫెరోజ్ బేగ్, ఆశీష్, మహమ్మద్ నవాజ్, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కర్మికునికి ఘన నివాళి



వైరా : మున్సిపాలిటీ లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న బత్తుల సుబ్బారావు వయసు 38 పారిశుద్ధ పనిచేస్తూ తూ అనారోగ్యానికి గురై ది 13 . 2. 22న న మృతి చెందడం జరిగింది ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే సిపిఐ ఏ ఐ టి యు సి మండల నాయకులు బత్తుల సుబ్బారావు మృతదేహాన్ని సందర్శించి ఏఐటీయూసీ పతాకాన్ని ఆయనపై కప్పి దండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో లో లో సిపిఐ మండల కార్యదర్శి %ఝుఝుశ్రీఝు% గోపాల్ రావు, అశోక్, గంజి ని పోయిన తిరుమలయ్య, రాయపూడి శ్రీను బోళ్ల శ్రీనివాసరావు, గాంధీ లాల్ రవి వి నాగమణి వేముల అంజమ్మ లచ్చయ్య కృష్ణ నాగేష్ వంశీ గజ్జల శ్రీనివాసరావు రాజేష్ ప్రసాదు మరియు మునిసిపల్ సిబ్బంది ఎంత వెళ్లి నివాళులర్పించారు.

## ఘనంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు జన్మదిన వేడుకలు



మేడిపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వార్డు కార్యాలయంలో డివిజన్ కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావులతో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ నా పుట్టిన రోజును కార్యకర్తల మధ్య జరుపుకోవడం చాల్లా సంతోషంగా ఉందన్నారు. కార్పొరేటర్ గా గెలిచి ఒక సంవత్సరం గడిచిన సందర్భంగా డివిజన్లో జరిగిన జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. తరువాత పీర్జాదిగూడ మా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న అనాధ ఆశ్రమంలో అనాధ పిల్లలకు భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావు, సీనియర్ నాయకులు మేక బుచ్చి రెడ్డి, ముత్తినేని జగదీష్, తాళ్ల మంగ గౌడ్ , వీణ, డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరీ కుమారస్వామి, వులుగొండ నారాయణదాసు, వేముల వెంకట్ రెడ్డి, ఇల్లితం నరసింహారెడ్డి, తాళ్ల బాలకృష్ణ, పడిగా%శీ% నగేష్, పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, అల్లాడి నిరంజన్ గౌడ్, పరి శ్రీనివాస్, రాపోల్ మహేందర్, పలుగుల అంజయ్య, కల్మ కళ్ళ లింగం, శైలేందర్, పరశురాం, ముత్యం, భాస్కర్, పెరిక బద్రీనాథ్, యాదగిరి రెడ్డి, కందగట్ల దయానంద్ రెడ్డి, బిక్షపతి,నిశాంత్ పాల్గొన్నారు.

## విద్యుత్ సెక్యూరిటీ డిపాజిట్లు డెవలప్మెంట్ చార్జీలను రద్దు చేయాలని వినతిపత్రం..

పాలేరు పిబ్రవరి 15 ప్రజాపాలన ప్రతినిధి,పాలేరు:సెక్యూరిటీ డిపాజిట్లు డెవలప్మెంట్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నేలకొండపల్లి మండల సిపిఎం పార్టీ కార్యాలయము నుండి టియస్ యన్ పి డీసీఎల్ విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, పగిడి కత్తుల నాగేశ్వరరావు, మహిళా విభాగం నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన శాసనసభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్



రాయికల , ఫిబ్రవరి 15 (ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ లబ్ధిదారుల ఇంటికి సైకిల్ పై వెళ్లి చెక్కులను వారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మెన్ మోర హనుమాన్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి ,వార్డు కౌన్సిలర్లు కన్నాక మహేందర్ ,ఎలిగేటి అనిల్ కుమార్,తురఘశ్రీధర్ రెడ్డి ,సాయి కుమార్ కాంతారావు ,ముబిన్ టిఆర్ఎస్ రాయికల్ మండల ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్ ,ఇంతియాజ్ రాయికల్ మండలం యూత్ ప్రెసిడెంట్ మోర రామ్మూర్తి ,లక్ష్మి పతి రావు ,లింగం గౌడ్ ,పెరుమండ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## దివ్యాంగుల భవితకు కొండంత అండ టిఆర్ఎస్ ప్రభుత్వం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 15 ఫిబ్రవరి ప్రజాపాలన : దివ్యాంగుల భవితకు కొండంత అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు అందిస్తున్న ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నడవలేనివారిని తెలంగాణ సర్కారు నడిపిస్తున్నదని అంధులకు దారి చూపిస్తూ వినికిడి లోపం ఉన్నవారికి వినిపించేలా సహకరిస్తున్నదని, అర్హులైన దివ్యాంగులకు త్రిచక్ర మోటర్ బైక్‌లు, వీల్ చైర్స్, స్మార్ట్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర పరికరాలు అందజేస్తుందన్నారు. దివ్యాంగులకు నెలనెలా తెలంగాణ సర్కారు రూ. 3016 చొప్పున ఆసరా పింఛన్లు అందిస్తున్నదని, దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల పౌరాణిక, సాంఘిక నాటక బ్రోచర్ ఆవిష్కరణ



మధిరఫిబ్రవరి 15 ప్రజా పాలన ప్రతినిధిమధిర మండలం మాటూరు పేట గ్రామంలో మంగళవారం నాడుసీతారామాంజనేయ కళాపరిషత్ అధ్యక్షులు గడ్డం సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన బ్రోచర్ ఆవిష్కరణశ్రీసీతారామాంజనేయ కళాపరిషత్ బ్రోచర్ను కళాపరిషత్ అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ చేతుల మీదగా ఈరోజు మాటూరుపేట రామాలయంలో సర్పంచ్ రావూరి శివనాగకుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి నెల 18,19,20 తేదీలలో రెండు తెలుగు రాష్ట్రాల పౌరాణిక, సాంఘిక నాటకాలు మధిర రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన 18వ తారీకు ఉదయం 10 గంటలకు ఉంటుందని అన్నారు. పౌరాణిక,సాంఘిక, రాగ.. తాళ.. బావ.. యుక్త కలలో ఆసక్తిగలవారు పాల్గొనవచ్చు అన్నారు. కార్యక్రమంలో సీతారామాంజనేయ కళాపరిషత్ అధ్యక్షులు గడ్డం సుబ్బారావు, రావూరి,రామారావు మాదల రామారావు, తాటికొండ వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, చిలువేరు శాంతయ్య పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**మాజీ మేయర్ బొంతు రాంమోహన్**



మేడిపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజల సంక్షేమ, అభివృద్ధే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రాంమోహన్ పేర్కొన్నారు. ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా 3 రోజులు పాటు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలన్న టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఅర్ పిలుపు మేరకు మాజీ కార్పొరేటర్ గంధం జోష్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రామంతాపూర్ ప్రగతినగర్ డాన్ బాస్కోపాఠశాలలో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనాధ పిల్లలతో కేక్ కట్ చేయించి, కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ ,మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజన్న, టీఆర్ఎస్ నాయకులు హన్మంత్ రెడ్డి ,సదానంద్, ఇంద్రసేనా రెడ్డి ,మధుసూదన్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ రావు, జగదీష్ ,శ్రీనివాస్ రెడ్డి,చాప లక్ష్మి , లక్ష్మీ, శంకర్ ,సమీర్ ,రమేష్ ,మనీష్ ,శ్రీనివాస్,మహేందర్,రాంచంద్రచారి ,ప్రశాంత్ ,బొసాని పవన్,నందు,రఘు,మధు,రవి ,అనంద్,రాజు ,గోపి చారి ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించాలి

**ప్రో. నునావత్ దేవదాస్ నాయక్**



జగిత్యాల, ఫిబ్రవరి 15 (ప్రజా పాలన ప్రతినిధి): మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 283వ జయంతి గ్రామ సర్పం చ్ భూక్య గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రో. నునావత్ దేవదాస్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నునావత్ దేవదాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తునందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ సెలవు గా ప్రకటించాలని కేసీఆర్ ని విజ్ఞప్తి చేశారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉపదేశాలను తీసుకొని సమస్త బంజారా జాతి ప్రజలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తనతో సమాజంలో మసలుకోవాలని, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ కోటిపల్లి సరోజన అదిరెడ్డి, తహశీల్దార్ రవీందర్, ఎంపీడీఓ రాజా శ్రీనివాస్, సబ్ ఇన్స్ పెక్టర్ నవీన్ కుమార్, ఎంపీటీసీ రాంరెడ్డి, టీ టీ యు జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, టీ ఆర్ యస్ మండల్ అధ్యక్షులు తోట శ్రీనివాస్, విట్ఠల్, శివాలాల్, బాధవత్ రాము నాయక్, సభవత్ లింబా నాయక్, తిరుపతి, రాజు నాయక్, మల్లేష్, బాధవత్ శేఖర్, వినోద్, పరమేష్ తదితరులు హాజరయ్యారు.

## గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ ఘనంగా జయంతి



శేరిలింగంపల్లి- ప్రజాపాలన /న్యూస్: శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు చందనగర్ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందనగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించానమాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆయన మాట్లాడుతూ..భారత సాంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహనీయులు సేవాలాల్ మహరాజ్,దేశం పట్లా ధర్మం పట్లా ఆయన ఎన్నో సేవలు చేసారని,దేశంకోసం హిందు ధర్మంకోసం ఆయన సేవలు కొనియాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం పని చేశారు అని అన్నారు. సేవాలాల్ మహరాజ్ మానవ మాతృడు కాదు అని దైవంతా సంబుతులని అన్నారు. దేశ ప్రజలు ముఖ్యంగా యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్,కృష్ణ నాయక్,ప్రసాద్ నాయక్,నర్సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## కొన్ని దృశ్యాలు

జగిత్యాల ఉప ఎన్నికల్లో కాసుగంటి లక్ష్మీనర్సింహారావు, సాంబిరెడ్డి పోటీ చేశారు. కాసుగంటి లక్ష్మీనర్సింహారావు గెలిచాడు. తిరిగి 1967లో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగాయి. జగిత్యాల నుండి కాసుగంటి లక్ష్మీనర్సింహారావు శాసనసభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అది తాటికాయంత అక్షరాలతో దినపత్రికల్లో మొదటి పేజీ వార్తగా ప్రచురించారు. నాకు ఆశ్చర్యం వేసింది. సాంబిరెడ్డి అనే ఆయన 1962లో కూడా లక్ష్మీనరసింహారావుకు వ్యతిరేకంగా పోటీ చేసి ఓడిపోయారు. 1967లో తిరిగి పోటీకి నిలబడ్డారు. అప్పుడు రాజీ కోసం చర్చలు జరిగాయి. తాను పొలాలు అమ్ముకొని ఎన్నికల కోసం ఆనాడు ఎంతో నష్టపోయానని అన్నాడు. ఆ ఖర్చులన్నీ ఇవ్వడంతో పాటు మరికొంత అదనంగా ఇవ్వడంతో లక్ష్మి నరసింహారావుతో ఒప్పందం కుదిరింది. సాంబిరెడ్డి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. దాంతో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికవడం అంటే ఇదా అని ఆశ్చర్యపోయాను. ఏకగ్రీవంగా ఎన్నిక అంటే అందరూ కలిసి ఎన్నుకుంటారని అనుకున్నాను. కానీ దీన్ని ఏకగ్రీవంగా ఎన్నిక అని అంటారని అప్పుడే తెలిసింది.

1967లో ఇలాగే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఉప్పులంచ ఈశ్వరయ్య పద్మశాలి పోటీ చేశాడు. పద్మశాలీలు గానీ, బీసీలు గానీ పట్టుదలతో ఓట్లు వేయకపోగా వ్యతిరేకించారు. దొరలకు వ్యతిరేకంగా నిలబడేంత స్థాయి వచ్చిందా అని అసూయతో ఓర్వలేకపోయారు. అయినప్పటికీ ఆయన కేవలం 35,000 ఓట్లు తక్కువై ఓడిపోయారు. అప్పుడు జువ్వాడి రమాపతిరావు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యాడు. ఉప్పులంచ ఈశ్వరయ్య కుటుంబం పట్వారీలుగా, భూస్వాములుగా ఎదిగిన కుటుంబం. జగిత్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కోమట్లు, పద్మశాలీలు పోటీపడే వాళ్ళు. 1962లో రమాపతి వైశ్యుడు మున్సిపల్ చైర్మన్ కాగా 1967లో జోగయ్య గౌడ్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యాడు.

చిన్నప్పుడు ఎన్నికలప్పుడు మా తాతను, మేనమామను ఓట్లకోసం వచ్చి బతిమాలడం వింతగా అనిపించేది. జి.ఆర్. నర్సయ్య ఎవరికి ఓటేస్తే మంచిదో సముదాయిస్తున్నట్టు చెప్పేవాడు. ఎప్పుడూ దాష్టీకం చూపించే వాళ్ళు ఓట్లప్పుడు బతిమాలడం ఆసక్తి కలిగించేది. మా తాత సరేనని తలూపేవాడు. మా అమ్మను మాత్రం ఎవరు కలిసేవారు కాదు. తాతకు, మేనమామకు చెప్తే అందరికి చెప్పినట్టే అనుకునేవారు.

జగిత్యాలలోని అంగడి బజారులో గల టాకా సందులోని మ్యానపురి రాజనర్సయ్య అమ్మమ్మ యింటిపక్కనే కీ.శే. బండి నర్సయ్య సారు యిల్లు ఉండేది. అతనికొడుకు బండి రాధాకిషన్ అతని మేనబావ నలువాల హన్మాండ్లు, కూనపులి ఎ.లక్ష్మీకాంతం, మ్యానపురి రాజనర్సయ్య, ఉప్పులంచ శంకర్, గుర్రం నరహరి, గుండేటి రాజనర్సయ్య తదితరులం కల్సి ఎన్నో ఆటలు ఆడుకునేవాళ్ళం. పెంకలు, సిగరెట్ ప్యాకింగ్ డబ్బాలు టికట్లుగా పెట్టి చీరలు, దోతులు దుప్పట్లను పరదాలు కట్టి పౌరాణిక, జానపద, సాంఘిక నాటకాలు ఆడేవాళ్ళం.

మ్యానపురి రాజనర్సయ్య ఉషా పరిణయం నాటకంలో బాణాసురుడిగా వేశాడు. అయిదో తరగతిలో ఉన్నపుడు "నేనే బాణాసురుడి ధరణిలో ప్రాక్ జ్యోతిషపురమును ఏలిన నేనే బాణాసురుడి" అని అట్ట కిరీటాలతో కట్టె కత్తులతో రంగు చీరను ధోవతిగా కట్టి రాజనర్సయ్య అభినయించే వాడు. పిల్లలు నిజంగానే జడుసుకునేవాళ్ళు. ఉషాపరిణయంలో భీమనాతి ప్రభాకర్ ఉష పాత్రవేసేవాడు. పోస్టాఫీసు, పిచ్చిమారాజు వంటి సాంఘిక నాటకాలు వేసేవాళ్ళం. మేమందరం వాటిలో పాత్రధారులం. మూడు నాలుగు నాటకాలు వేశాక ధైర్యం వచ్చింది. ఓసారి మన తల్లిదండ్రులు, అమ్మమ్మలు, తాతలందర్ని మన నాటకం చూడ్డానికి రమ్మని పిలవాలనుకున్నాం పిలిచాం. మన పోరగాన్లు ఏదో నాటకం వేస్తరట చూద్దాం అని అందరు వచ్చారు. వాళ్ళు మా నటన, వాచకం చూసి నవ్వుతుంటే మాకు మరింత హుశారుగా ఉండేది. ఎంతో ప్రోత్సహించినట్టు అన్పించేది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## గిరిజన సంస్కృతినిపై దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**సేవాలాల్ జయంతి సభలో భూక్యా వీరభద్రం**



భారత రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని, సేవలాల్ మహారాజ్ స్ఫూర్తితో ఐక్యంగా పోరాడి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుందామని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సంఘం వైరా నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ 283వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ అధ్యక్షతన జరిగిన సభలో భుక్య వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తూ ఉన్న రిజర్వేషన్ ఎత్తేయాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. గిరిజన ప్రాంతాలలో భూముల నుంచి గిరిజనులను ఖాళీ చేయించే కుట్ర జరుగుతోందని, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా గిరిజనులకు వ్యతిరేకంగా పరిపాలన కొనసాగుతోందని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, గిరిజన హక్కులను రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడాలని కోరారు. వైరా నియోజకవర్గంలో గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్, పోడు భూములకు పట్టాలు, పేదలందరికీ ఇండ్ల నిర్మాణం, సేవాలాల్ జయంతి రోజును శెలవు దినంగా ప్రకటించాలని సేవలాల్ స్ఫూర్తితో పోరాడుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు హరిచరణ్ బానోతు రాము, వెంకటేష్, రాములు, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి మైసమ్మ జాతర కు రండి.



బెల్లంపల్లి, ఫిబ్రవరి 15, ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బొక్కల గుట్ట వద్ద ఈ నెల 18 నుంచి జరిగే గాంధారి మైసమ్మ జాతర ఉత్సవాలకు హాజరుకావాలని మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ కు నాయికపోడు సంఘం నాయకులు ఆహ్వానించారు. మంగళవారం బెల్లంపల్లిలో తన నివాసంలో అయనను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జాతర చైర్మెన్ రమేష్ మాట్లాడుతూ గత దశాబ్దాల కాలంగా జరుగుతున్న గాంధారి మైసమ్మ జాతర ఉత్సవం ఘనంగా జరుగుతున్నాయని అందులో భాగంగా 18 నాడు జరిగే పెద్ద పూజా కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ రోడ్డ రమేష్ తో పాటు జిల్లా నాయకపోడు సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్, కాసి పేట జడ్పిటిసి పల్లె చంద్రయ్య, అరుణ్ కుమార్, ఏదుల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం కు 50,000 రూపాయలు అందజేసిన జెడ్ పి టి సి నిత్య నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 15 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో మంచాల మండలం నాయిబ్రాహ్మణుల సంఘం అభివృద్ధి కొరకు వారి సంక్షేమం కోసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి 50వేల రూపాయలు అందజేశారు, నిత్యం నాయిబ్రాహ్మణులు నిలబడి కష్టించి పని చేస్తారు కాబట్టి వారికి ఆరోగ్య రీత్యా తన సొంత నిధులతో ఇన్సూరెన్స్ పాలసీలు అందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి, ఎమ్మెన్నార్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, మరియు నాయి బ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షులు ఎన్నుదుల సురేష్ ,ప్రధాన కార్యదర్శి రమేష్,ఉపాధ్యక్షులు ఆశ్వల వెంకటేష్,మడుపు వెంకటేష్, సభ్యులు బాలరాజు, నర్సింహ, జంగయ్య,సురేష్,రాజు, జెగన్,మహేష్, బాల రాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణుల సంఘం సభ్యులు మన సంక్షేమం కోసం తోడ్పాటు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు మర్రి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమీర్ పేటలో మూడు రోజుల ముందు నుండే ఘనంగా కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకల్లో భాగంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ వసతి సముదాయం దగ్గర పేదలకు,భక్తులకు అన్నదానం నిర్వహించారు మాజీ కార్పొరేటర్ శేషు కుమారి మరియు డివిజన్ తెరాస నేతలు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శేషు కుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కె సి ఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణను ఇంకా అభివృద్ధితో ముందుకు తీసుకువెళ్లాలని ఈ మూడు రోజులు మంత్రి తలసాని ఆదేశాల మేరకు అన్నదానం, హెల్త్ క్యాంప్,రక్త దాన శిబిరం మరియు అన్ని దేవాలయాల్లో పూజలు తదితర కార్యక్రమాలు ఈ మూడు రోజులూ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి హనుమంతరావు,సంతోష్,సీనియర్ నాయకులు అశోక్ యాదవ్,సత్యనారాయణ యాదవ్,నారాయణ రాజు,జితేందర్,సత్యనారాయణ,కట్ట బలరాం,లలిత చౌహాన్,గులాబ్ సింగ్,నేతలు రాజు ముదిరాజ్,శివ,శ్రీనివాస్ యాదవ్, వనం శ్రీనివాస్, జోగిందర్ సింగ్,చరణ్ జీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## డెవలప్మెంట్ చార్జీల పేరుతో దోపిడీ

**విద్యుత్ శాఖ తీరుకు వ్యతిరేకంగా ఈ నెల 22న కాంగ్రెస్ నిరసన**



బెల్లంపల్లి, ఫిబ్రవరి 15, ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై అధికంగా విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తూ ఆగం చేస్తున్నారని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కరెంటు బిల్లులపై డెవలప్మెంట్ చార్జీల పేరుతో పేదలపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, విద్యుత్ శాఖ వారు అధిక చార్జీలు వసూలు చేయటం అన్యాయమని, ఈ నిర్ణయాలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నా మని అన్నారు. పెంచిన అధిక చార్జీలకు నిరసనగా ఈ నెల 22న స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను మమేకం చేస్తూ ఆందోళన, ధర్నా, కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ అధికారులే వహించాల్సి ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కరెంటు బిల్లులపై డెవలప్మెంట్ ఛార్జీలు అధికంగా వసూలు చేయడం అన్యాయమని, ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్తమారి సూరిబాబు, (టి.పి.సి.సి కార్యదర్శి) మాజీ ఎమ్మెల్యే, అమ్రాజుల శ్రీదేవి, ముచ్చర్ల మల్లయ్య, గెల్లి జయరాం, సిలివేరి సత్యనారాయణ,మేకల శ్రీనివాస్, రామగిరి శ్రీను,జంజిరాల రాజం, బర్రె మదునయ్య, లెంకల శ్రీనివాస్, సోదే వినేష్, పోచంపల్లి హరీష్,అంకం రవి,ఆడెపు మహేష్, సింగ్ ఆడే సాబ్,రాజా బ్రహ్మం,కుమ్మరి శంకర్, దేవసాని ఆనంద్,మెరుగు రామకృష్ణ ,సోగల రవికుమార్, కాశిపాక రాజారత్నం, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా దెందుకూరు ఆర్. ఓ. బ్రిడ్జి




మధిర : మండలంలో పల్లు గ్రామాల్లో రోడ్లులు అధ్వానంగా ఉన్నాయనిగ ప్రజలు కోరుతున్నారుమధిర ఫిబ్రవరి 15 ప్రజాపాలన ప్రతినిధి మధిర మండలం రూరల్ గ్రామాల్లో అదేవిధంగా వైర్షా టు మధిర మీదగా విజయవాడ వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది అని ప్రజల్ను కోరుతున్నార అధికారులు స్పందించి త్వరగా రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు వేలాదిమంది వాహనదారులు మరియు ప్రయాణికులు ప్రయాణించే ఆర్ ఓ బి బ్రిడ్జిని పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు. మధిర మండల రామచంద్రాపురం దెందుకూరు పరిధిలోని విజయవాడ వెళ్ళే దారిలో నిర్మించిన ఆర్. ఓ. బి పై సిమెంట్ మొత్తం కొట్టుకు పోయి స్లాబు తాలూకు ఐరన్ రాడ్లు బయటపడి ఉన్నాయి.మధిర వైపునుండి ఇతర గ్రామాలకు ప్రజలు నిత్యం ఈ బ్రిడ్జి పై నుండి రాకపోకలు సాగిస్తూ ఉంటారు.గుంతలతో అధ్వానంగా తయారయిన ఈ బ్రిడ్జి పై నుండి ప్రయాణించే ప్రజలు అనేక ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు .అనేకసార్లు ఆర్అండ్బి అధికారులకు విన్నవించిన అధికారులు స్పందించలేదని.. ఇకనైనా ఆర్ %డ% బి అధికారులు మొద్దునిద్ర వీడి కనీసం పాడైన వరకైనా ఎంతోకొంత సిమెంటు వేసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చేస్తారని ప్రజలు భావిస్తున్నారు.

## వికారాబాదులో షూటింగ్ బాల్ క్రీడలు

**షూటింగ్ బాల్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి నవీన్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 15 ఫిబ్రవరి ప్రజాపాలన : ఈనెల 19 నుంచి జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో షూటింగ్ బాల్ క్రీడలు జరుగుతాయని షూటింగ్ బాల్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వివేకవాణి విద్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా కొత్తకొత్త ఆటలను పరిచయం చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో లగోరీ, స్పీడ్ బాల్, లంగిడీ వంటి క్రీడలను వికారాబాద్ కు పరిచయం చేశామని గుర్తు చేశారు. వికారాబాద్ లో రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడలను నిర్వహించామని స్పష్టం చేశారు. షూటింగ్ బాల్ క్రీడా వాలిబాల్ మాదిరిగా ఉంటుందని, కానీ బాల్ మాత్రం చిన్నగా ఉంటుందని వివరించారు. షూటింగ్ బాల్ క్రీడలో 12 మంది ఆటగాళ్లు ఉంటారని, ఏడు మంది మాత్రమే ఆడతారని ఉద్ఘాటించారు. ఇప్పటివరకు 39 సార్లు జాతీయ క్రీడలు నిర్వహించామని తెలిపారు. షూటింగ్ బాల్ కు ఎంసెట్లో 2 శాతం రిజర్వేషన్ కలదని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే షూటింగ్ బాల్ క్రీడలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బిజెపి నాయకులు ఎ.చంద్రశేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షులు సదానంద్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, వైఎస్ఆర్ టిపి జిల్లా అధ్యక్షుడు తమ్మలి రాజు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో శ్రీ వివేక వాణి విద్యాలయం ప్రిన్సిపాల్ మంగ నాగయ్య, రాష్ట్రస్థాయి క్రీడాకారుడు విశాల్ పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మర్పల్లి మండల జడ్పిటిసి పట్నె మధు**



వికారాబాద్ బ్యూరో 15 ఫిబ్రవరి ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఉద్యమ రథసారథి సీఎం కేసీఆర్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని మర్పల్లి మండల జెడ్పిటిసి పట్నె మధు ఆకాంక్షించారు. మంగళవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుంది అని కొనియాడారు అనగారిన ప్రజల ఆర్థికాభివృద్ధికి అహర్నిశలు ఆలోచిస్తున్నా గొప్ప వ్యక్తి కెసిఆర్ అని ప్రశంసించారు అన్ని సామాజిక వర్గాల అభివృద్ధికి ఉపయోగపడే సంక్షేమ పథకాలలో ఏదో ఒకటి లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. పుట్టబోయే బిడ్డ దగ్గరనుంచి చచ్చే వరకు సంక్షేమ పథకాలు ఉపయోగపడుతున్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మల్లేశం, సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా, ఎం.రామేశ్వర్, దేవరదేశి అశోక్, రాచయ్య, వసంత్, యాదయ్య, గోపాల్ రెడ్డి, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు నాయకులు పాల్గొన్నారు.

## దూరదర్శన్ కేంద్రాన్ని సందర్శించిన కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



మేడిపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాపాలన ప్రతినిధి) రామంతాపూర్ దూరదర్శన్ కేంద్రాన్ని సోమవారం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ సందర్శించారు. దూరదర్శన్ కేంద్రంలోని ప్రతి విభాగాన్నిఆయన పరిశీలించారు. అధికారులను సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. దూరదర్శన్ లో ప్రసారమవుతున్న వివిధ కార్యక్రమాల వివరాలను కూడా మంత్రి తెలుసుకున్నారు.అనంతరం దూరదర్శన్, ఆకాశవాణి కార్యక్రమాలపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

# స్టెప్పులు అదిరాయి అబ్బో!




విక్టరీ వెంకటేష్- వరుణ్ తేజ్ కథానాయకులుగా ఎఫ్-3 తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఎఫ్ -2కి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరోసారి వెంకీ - వరుణ్-తమన్నా- మెహరీన్ కాంబినేషన్ కడుపుబ్బా నవ్వించడం ఖాయంగా కనిపిస్తోంది. సంక్రాంతి కానుకగా రిలీజ్ అవ్వాల్సిన సినిమా వాయిదా పడటంతో కొత్త తేదీకి పిక్సైంది టీమ్. ఇక రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న లిరికల్ సాంగ్స్ ని ఒక్కొక్కటిగా రిలీజ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవలే రిలీజ్ చేసిన తొలి లిరికల్ లబ్ డబ్ లబ్ డబ్బో అంటూ సాగే సాంగ్ శ్రోతల్ని విశేషంగా ఆకట్టుకుంది. పాటలోనే కావాల్సినంత పన్ ని క్రియేట్ చేసారు. తాజాగా ఈ ఒక్క పాటతోనే సినిమాకి భారీ ప్రచారం కల్పిస్తున్నారు. ఎఫ్-3 మనీ అంతం కాంటెస్ట్ ని ఏర్పాటు చేసి సినిమా ఆడియన్స్ ని మరింత రీచ్ అవుతోంది. ఈ పాటికి ఎవరి స్టైల్లో వారు స్టెప్పులు వేసి అలరించడమే టార్గెట్. తాజాగా అలాంటి వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పాటకి తగ్గ స్టుప్పులు వేస్తూ చక్కని ఎంటర్ టైన్ మెంట్ ని అందిస్తోంది ఓ గ్యాంగ్. అలాగే కొంత మంది గాళ్స్ తమదైన శైలిలో సిగ్నేచర్ స్టెప్పులతో ఆకట్టుకుంటున్నారు. పాటలోనే కావాల్సిన హాస్యం ఉండటంతో వినోద ప్రియులకు బాగా రీచ్ అయింది. ఈ కాంటెస్ట్ కి డాన్స్ ప్రియుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇక సినిమా ప్లాట్..స్టోరీపై మేకర్స్ చాలా నమ్మకంగా ఉన్నారు. అనీల్ రావిపూడి తాను అనుకున్నదాన్ని ఆన్ సెట్స్ లో పక్కాగా ఎగ్జిక్యూట్ చేయగలిగాడని యూనిట్ అంటోంది. అనీల్ కామెడీ టైమింగ్ పక్కాగా కుదిరిందని అంటున్నారు. వినోదంలో ఫ్రెష్ ఫీల్ తీసుకొచ్చినట్లు కనిస్తోంది. రొటీన్ కామెడీనికి దూరంగా వెంకీ..వరుణ్ తో డిఫరెంట్ జానర్ కామెడీని పండించినట్లు టీమ్ చెబుతుంది. దీంతో సినిమాపై అన్ని వైపుల నుంచి పాజటివ్ వైబ్స్ కనిస్తున్నాయి. మొదటి లిరికల్ సాంగ్ తోనే సినిమాని పైకి లేపిన యూనిట్ ఎఫ్ 3 నుంచి రాబోయే రోజుల్లో ఇంకెన్నీ సమ్ థింగ్ స్పెషల్స్ ఉంటోయో వేచి చూడాలి. ఇప్పటికే టీజర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ తో సినిమాపై అంచనాల్ని అంతకంతకు పెంచేయడం ఖాయం. వేసవి కానుకగా మే 27న చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. రిలీజ్ సమయం ఉంది కాబట్టి పెద్ద ఎత్తున ప్రచారం చేయనున్నారు. కోవిడ్ థర్డ్ వేవ్ కూడా బాగా తగ్గింది కాబట్టి ప్రచారం పనులు స్పీడప్ చేసే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పై దిల్ రాజు నిర్మిస్తున్నారు.

# వరుణ్ తేజ్ "గని" రిలీజ్ డేట్ ఫిక్స్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గని. ఈ చిత్రం లో వరుణ్ తేజ్ టైటిల్ రోల్ ను పోషిస్తూ, బాక్సర్ గా కనిపింబోతున్నాడు. కొత్త దర్శకుడు కిరణ్ కొర్రపాటి దర్శకత్వం వహించిన ఈ చిత్రం చాలాసార్లు వాయిదా పడింది, ఎట్టకేలకు కొత్త విడుదల తేదీని లాక్ చేసింది. సాయి మంజ్రేకర్ కథానాయికగా నటించిన ఈ స్పోర్ట్స్ డ్రామా ఫిబ్రవరి 25, 2022న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని ఈరోజు మేకర్స్ ప్రకటించారు. ప్రఖ్యాత నటులు ఉపేంద్ర, సునీల్ శెట్టి, జగపతి బాబు, నవీన్ చంద్రలు ఘనీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సిద్ధు ముద్దా, అల్లు బాబీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి థమన్ ఎస్ సంగీతం అందించారు.

# మిర్చిలాంటి డార్లింగ్ కు ఓకే కానీ.. ఇప్పుడున్న ప్రభాస్ కి..?



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ 'బాహుబలి' సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. దేశవ్యాప్తంగా వచ్చి పడిన ఫాలోయింగ్ ని.. పాన్ ఇండియా క్రేజ్ ని కాపాడుకునేలా అడుగులు ముందుకు వేస్తున్నారు. విభిన్నమైన జోనర్స్ లో సరికొత్త కథలను ఎంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభాస్ లైనప్ లో ప్రస్తుతం పీరియాడికల్ లవ్ స్టోరీ - మైథలాజికల్ - యాక్షన్ డ్రామా - సైన్స్ ఫిక్షన్ సోషియో ఫాంటసీ - హారర్ కామెడీ.. ఇలా వేటికవే ప్రత్యేకమైన జోనర్లలో సినిమాలు ఉన్నాయి. అన్నీ బాగానే ఉన్నా ఇందులో లవ్ అండ్ రొమాంటిక్ సినిమాలు ప్రభాస్ కు ఏ మేరకు సెట్ అవుతుందనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభాస్ - పూజా హెగ్డే హీరోహీరోయిన్లుగా నటించిన 'రాధే శ్యామ్' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని 2022 మార్చి 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని కలిగించింది. 1970స్ యూరప్ బ్యాక్ డ్రాప్ లో ప్రేమకు విధికి మధ్య జరిగే యుద్ధాన్ని ఇందులో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. 'బాహుబలి' 'సాహో' సినిమాలతో ప్రభాస్ యాక్షన్ హీరోగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ఇప్పుడు 'రాధే శ్యామ్' సినిమా ఒక్క ఫైట్ కూడా లేకుండా పీరియాడికల్ ప్రేమకథగా తెరకెక్కుతోంది. గతంలో 'డార్లింగ్' 'మిస్టర్ పర్ఫెక్ట్' వంటి యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ లో ప్రభాస్ నటించిన సంగతి తెలిసిందే. అప్పటి వరకు మాస్ చిత్రాల్లో నటించిన ప్రభాస్.. ఈ రెండు చిత్రాలతో తనలో రొమాంటిక్ యాంగిల్ ని చూపించారు. ఆ తర్వాత మళ్ళీ మాస్ బాట పట్టి యాక్షన్ ఓరియెంటెడ్ సినిమాలు చేసుకుంటూ వస్తున్నారు. దాదాపు పదకొండేళ్ల తర్వాత మళ్ళీ ఇప్పుడు లవ్ జోనర్ ను టచ్ చేశారు డార్లింగ్. అయితే 'రాధే శ్యామ్' సినిమా లవ్ జోనర్ అని తెలిసినప్పటి నుంచీ.. ప్రభాస్ కు సెట్ అవుతుందా అని సోషల్ మీడియాలో నెటిజన్లు సందేహాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పదేళ్ల క్రితం యంగ్ రెబల్ స్టార్ కు ప్రేమకథలు కానీ.. ఇప్పుడు ప్రభాస్ లుక్ కి సూట్ అవుతాయా? అనే కామెంట్స్ వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు ప్రభాస్ బాడీ సేఫ్ మునిపటిలా లేదనేది వాస్తవం. 'మిర్చి' సినిమా టైములో ఉన్న ప్రభాస్ కి ఇప్పుడున్న లుక్ కి చాలా తేడా ఉంది. ఇటీవల ఏపీ సీఎంతో భేటీ అయిన సమయంలో బయటకు వచ్చిన ప్రభాస్ ఫోటోలపై యాంటీ ఫ్యాన్స్ నెగెటివ్ కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డార్లింగ్ కు లవ్ స్టోరీలు సరిపోతాయా అనే డిష్కసన్ జరుగుతోంది

# 'భీమ్లా నాయక్' కోసం అభిమాని ఆత్మహత్య




మూడున్నరేళ్ల విరామం తరువాత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ వకీల్ సాబ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. కోవిడ్ సెకండ్ వేవ్ లో థియేటర్లలో సందడి చేసిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. దీంతో మళ్లీ పవర్ స్టార్ అభిమానుల్లో కొత్త జోష్ మొదలైంది. మళ్లీ తమ హీరో సినిమాల్లో నటించడంతో అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ మూవీ తరువాత పవన్ నటిస్తున్న చిత్రం భీమ్లా నాయక్. త్రివిక్రమ్ మాటలు స్క్రీన్ ప్లే అందిస్తున్న సినిమా కావడం ఇప్పటికే విడుదలైన టీజర్ లిరికల్ వీడియోలు ఓ రేంజ్ లో వుండటంతో సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాలు నెలకొన్న ఈ మూవీ ఎప్పుడెప్పుడు థియేటర్లలోకి వస్తుందా?.. ఎప్పుడెప్పుడు చూడాలా అని అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ మూవీని ఫిబ్రవరి 25న లేదా ఏప్రిల్ 1న విడుదల చేస్తున్నామంటూ ఆ మధ్య మేకర్స్ ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఆ డేట్ ల విషయంలో ఎలాంటి అప్ క్లారిటీ ఇవ్వలేదు. అయితే ఈ మూవీ రిలీజ్ విషయంలో కన్ఫ్యూజన్ నెలకొంటే ఓ అభిమాని మాత్రం ఈ మూవీ టికెట్ కోసం ఇంట్లో డబ్బులు ఇవ్వలేదని ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. భీమ్లా నాయక్ మూవీ అడ్వాన్స్ బుకింగ్ మొదలు కాబోతోందని అందరి లాగే తనూ ఈ మూవీని ఫస్ట్ రోజే చూడాలని భావించిన జగత్యాలలోని పురానీ పేటకు చెందిన 11 ఏళ్ల అభిమాని టికెట్ కోసం ఇంట్లో డబ్బులు అడిగాడట. ఎనిమిదవ తరగతి చదువుతున్న సదరు కుర్రాడు సినిమా టికెట్ కోసం రూ. 300 కావాలని తండ్రిని అడిగాడట. అయితే తండ్రి దినసరి కూలీ కావడంతో అంత డబ్బు ఇవ్వడానికి నిరాకరించాడట. కుర్రాడు మరీ బెట్టుచేయడంతో సరే అని చెప్పిన తండ్రి తనకు కొంత సమయం కావాలని చెప్పాడట. దీంతో మనస్తాపానికి గురైన కుర్రాడు తలుపులు వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడట. అనుమానం వచ్చి తల్లిదండ్రులు తలుపులు తెరవడంతో కుర్రాడు ఉరివేసుకుని కనిపించిందిని అది చూసి తల్లిదండ్రులు బోరున విలపించారని తెలిసింది. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టుగా చెబుతున్నారు. ఊహించని పరిణామానికి కుర్రాడి తల్లిదండ్రులు షాక్ కు గురయ్యారని ప్రస్తుతం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని నెట్టింట ప్రచారం జరుగుతోంది. అభిమానం వుండాలే కానీ మరీ ఇంతలా వెర్రితలు వేసే స్థాయిలో వుండకూడదని సినిమా టికెట్ డబ్బుల కోసం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం ఏంటని పలువురు పెదవి విరుస్తున్నారు.

# సినిమా.. టీవీ ఇకపై ఏదైనా డబుల్ అంటున్న ప్రియమణి



తెలుగు ప్రేక్షకులకు ఎవరే అతగాడు సినిమా తో పరిచయం అయిన ప్రియమణి తమిళ మలయాళ సినిమాలు చేసి సౌత్ లో స్టార్ హీరోయిన్ గా నిలిచింది. 2003 సంవత్సరంలో కెరీర్ ను ఆరంభించిన ఈ అమ్మడు రెండు దశాబ్దాలు అవుతున్నా కూడా ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తూనే ఉంది. హీరోయిన్స్ పాత్రలే కావాలని పట్టుకుని వేలాడకుండా తెలివిగా అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ మంచి సంపాదన దక్కించుకుంటుంది. హీరోయిన్ గా దాదాపు పదేళ్ల పాటు మంచి ఫామ్ లో కొనసాగిన ప్రియమణి కి మెల్ల మెల్లగా సినిమా ఆఫర్లు తగ్గుతూ రావడంతో ఏమాత్రం మొహమాటం లేకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేసేందుకు ఓకే చెప్పింది. అదే సమయంలో బుల్లి తెరపై షో లకు కూడా సిద్దం అయ్యింది. తద్వార సినిమాల్లో హీరోయిన్ గా నటించకున్నా కూడా ప్రేక్షకులకు చేరువగానే ఉంది. దాంతో ప్రియమణి కెరీర్ అలా అలా దూసుకు పోతూనే ఉంది. పెళ్లి తర్వాత సినిమాలకు ఈమె దూరం అవుతుందని అంతా భావించారు. కాని పెళ్లి చేసుకున్న తర్వాత తన సెకండ్ ఇన్నింగ్స్ ను మరింత స్పీడ్ గా తీసుకు వెళ్లుంది. ఈటీవీలో ప్రసారం అవుతున్న ఢీ షో లో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈమె నటిగా కూడా వరుస సినిమాలు చేస్తూ ఉంది. తాజాగా ఈ అమ్మడు ఆహా ఓటీటీ కోసం భామ కలాపం లో నటించింది. ఆ సినిమా లో ఈమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. భామ కలాపం తర్వాత ప్రియమణి కెరీర్ మరింత స్పీడ్ అందుకున్నట్లుగా కనిపిస్తుంది. క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రల కోసం ఈమెను ఎక్కువ మంది సంప్రదిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ సమయంలో ఈమె తన పారితోషికంను భారీగా పెంచేసిందనే వార్తలు కూడా వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం మొన్నటి వరకు ఈమె పారితోషికం రోజు వారి 1.5 నుండి 2 లక్షల రూపాయల వరకు ఉండేదట. ఇప్పుడు భామ కలాపం సినిమా తర్వాత వస్తున్న బడా ఆఫర్ల నేపథ్యంలో రోజు వారి పారితోషికంను మూడు నుండి నాలుగు లక్షలకు పెంచేసిందని తెలుస్తోంది. ఈ పారితోషికంతో పాటు అదనపు చార్జీలు కూడా ఉంటాయట. అసిస్టెంట్ ఖర్చు మరియు ట్రావెలింగ్ అన్ని కలిపి మరో పాతిక వేల వరకు ఉంటుందట. అంటే రోజుకు ఈమె పారితోషికం భారీ మొత్తంలోనే పుచ్చుకుంటుంది. ఒక్క రోజుకు ఇంత పారితోషికం దక్కించుకుంటుంది అంటూ చాలా గొప్ప విషయమే అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక మీదట ఈ అమ్మడు హీరో లేదా హీరోయిన్స్ కు అమ్మ గా అక్కగా లేదంటే అత్త పాత్రలో కనిపించే అవకాశాలు ఉన్నాయి. హీరోయిన్ గా నటించాలి అనే పట్టుదలకు పోకుండా భామ కలాపం వంటి సినిమా లు కథలు వస్తే ఒప్పేసుకునే అవకాశాలు కూడా ఉన్నాయి. మొత్తానికి ప్రియమణి సెకండ్ ఇన్నింగ్స్ లో వరుస ఆఫర్లతో పాటు మంచి పారితోషికంతో దూసుకు పోతుంది.

## మంచు మనోజ్ నుంచి మరో ఎమోషనల్ డ్రామా !



మంచు మనోజ్ హీరోగా ఓ కొత్త చిత్రం తెరకెక్కనుంది. రాజేంద్ర అనే కొత్త దర్శకుడు ఈ సినిమాకు దర్శకత్వం చేయనున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకరణను కూడా డేట్స్ ఫిక్స్ అయ్యాయని తెలుస్తోంది. అయితే ఈ సినిమా ఎమోషనల్ డ్రామా అని.. సినిమాలో మంచు మనోజ్ ఒక 'రా' ఆఫీసర్ గా కనిపించబోతున్నాడని తెలుస్తోంది. కాగా మంచు మనోజ్ ప్రస్తుతం 'అహం బ్రహ్మాస్మి' అనే కొత్త సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఎప్పుడూ కొత్తదనం కోసం వైవిధ్యమైన కథలతో సినిమాలు చేస్తాడు మనోజ్. కాగా ఈ సారి కూడా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్ తో.. 'అహం బ్రహ్మాస్మి' అనే గొప్ప స్లోగన్ ఆధారంగా నడిచే కథతో పవర్ ఫుల్ గా రీఎంట్రీ ఇస్తున్నాడు. ఈ సినిమా కోసం 'ఎమ్ఎమ్ ఆర్ట్స్' పేరుతో మంచు మనోజ్ సొంత నిర్మాణ సంస్థను కూడా ప్రారంభించారు.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989